


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com




సంపుటి 17 | సంచిక 63


ఆదివారం | 24 డిసెంబర్ 2023 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల త్రయోదశి తె.5.28, కృత్తిక రా 9.43, వర్జ్యం. ఉ.9.56 నుంచి 11.30 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.3.46 నుంచి 4.40 వరకు

# వ్యూహం... ప్రతి వ్యూహం



- జగన్‌కు షాక్ ఇచ్చిన ప్రశాంత్ కిషోర్ ● జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలు నచ్చక టిడిపి మెట్లు తొక్కిన పీకే ● చంద్రబాబు అరెస్ట్ సమయంలో లోకేష్ ఢిల్లీ పారిపోయాడు అంటూ వైసిపి విమర్శనాస్త్రాలు ● ఢిల్లీలో సైలెంట్‌గా ఉంటూనే జగన్ అండ్ కోని చావుదెబ్బ కొట్టిన లోకేష్ ● కిలారు రాజేష్‌పై అనేక కేసులు పెట్టిన వైసిపి సర్కార్ ● పీకేని టిడిపి వైపు తిప్పడంలో కీలక పాత్ర పోషించిన కిలారు రాజేష్


2 లో

వ్యూహం విడుదల కు ముందే ప్రతి వ్యూహం అమలు అయ్యింది. ఎవరి పై అయితే జగన్ భవిష్యత్తు ఆధారపడి ఉందో అతనే ఇప్పుడు దూరం అయ్యాడు. ప్రశాంత్ కిషోర్ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖంగా వినపడే పేరు. ఓటమితో ఢీలా పడిన వైసిపికి జీవం పోసి చరిత్ర లో కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన వ్యక్తి ప్రశాంత్ కిషోర్. జగన్ అంటే పీకే.. పీకే అంటే జగన్ అంతగా వారి మధ్య అనుబంధం ఏర్పడింది. కానీ నాలుగున్నర ఏళ్లలో అంతా తారుమారు అయ్యింది. జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశాంత్ కిషోర్ కోపానికి కారణం అయ్యాయి. అందులో ముఖ్యమైనది చంద్రబాబు అరెస్ట్. తాను వద్దన్నా జగన్ చంద్రబాబు ని అరెస్ట్ చేసి తనగొయ్యి తానే తవ్వుకున్నాడు అనేది పీకే వెర్షన్. దానితో పాటు కర్ణుడి చావుకి అనేక కారణాలు అన్నట్టు జగన్ తీసుకున్న అనేక ఒంటెద్దు నిర్ణయాలు ప్రశాంత్ కిషోర్ వైసిపి కి దూరం అవ్వడానికి కారణం అయ్యాయని అంటున్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో లోకేష్ ఢిల్లీలో ఉన్నాడు. అదే సమయంలో వైసిపి లోకేష్ని ట్రోల్ చేసింది. లోకేష్ ఢిల్లీ పారిపోయాడు అంటూ పెద్ద ఎత్తున విరుచుకుపడింది. అయితే లోకేష్ ఎక్కడా హడావిడి పడకుండా ఒక పరిణితి చెందిన నాయకుడిలా వ్యవహరించారు. అనేక రాజకీయ ప్రతి వ్యూహాలు అమలు చేయడానికి ఢిల్లీని వేదికగా వాడుకున్నాడు.

## జనవరి 6న గమ్యానికి ఆదిత్య ఎల్1

- అప్‌డేట్ ఇచ్చిన ఇస్రో ఛైర్మన్ ● 120 రోజుల తరువాత గమ్యానికి ఆదిత్య ఎల్ 1 స్పేస్‌క్రాఫ్ట్ ● త్వరలోనే అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించనున్న ఇస్రో ● సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఆదిత్య


6 లో

శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి సెప్టెంబర్ 2న విజయవంతంగా ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్‌పై ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఆదిత్య ఎల్1 మిషన్ జనవరి 6న సూర్యుడికి దగ్గరగా ఉండే ఎల్1 పాయింట్‌లోకి (లాంగ్రేజ్ పాయింట్) ప్రవేశిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు అంచనా వేశామని, కచ్చితమైన సమయాన్ని నిర్దిష్ట సమయంలో ప్రకటిస్తామని సోమనాథ్ చెప్పారు. గాంధీనగర్‌లో శుక్రవారం జరిగిన వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024లో సోమనాథ్ పాల్గొన్నారు.

## సమగ్ర ప్రణాళికతో సాధారణ ఎన్నికలు




2 లో

- శూన్య దోష ఓటర్ల జాబితాతో వివాద రహిత ఎన్నికలు ● పోలింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్వీప్ ● ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పక్షపాతమే కీలకం

## ఏడాదంతా భారత మార్కెట్ల జైత్రయాత్ర

- ఎక్స్ఛేంజీల సరికొత్త రికార్డులు ● కొత్త టార్గెట్ల దిశగా నిఫ్టీ, సెన్సెక్స్ ● మార్కెట్లకు మంచి బూస్ట్ ఇచ్చిన మదుపరుల సెంటిమెంట్లు


5 లో

## స్వర్ణరథంపై తిరుమల వీధుల్లో ఊరేగిన శ్రీవారు


7 లో

- శ్రీదేవి, భూదేవి సమేతంగా ఊరేగింపు.. వేలాదిగా పాల్గొన్న భక్తులు ● ద్వాదశి సందర్భంగా రేపు శ్రీవారి చక్రస్నానం ● తెరుచుకున్న ఉత్తర ద్వారం.. శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జిల్లా పారిశ్రామిక ప్రగతికి మైలురాయి సెంచురీ పరిశ్రమ

- మొదటి రోజు జిల్లా పర్యటనలో గోపవరం వద్ద సెంచురీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమకు ప్రారంభోత్సవం ● 100 ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్


6 లో

బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటైన సెంచురీ పరిశ్రమ జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివర్ణించారు.

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

- ఢిల్లీకి బయలుదేరిన ద్రౌపది ముర్ము ● హకీంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన రాష్ట్రపతి ● వీడ్కోలు పలికిన గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు నేతలు ● ఆనవాయితీలో భాగంగా నిన్న ఎట్ హోమ్ నిర్వహించిన రాష్ట్రపతి


3 లో

## ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ


6 లో

- చిదంబరం ఆధ్వర్యంలో 2024 ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ ● కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటన ● మొత్తం 16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు ● సభ్యుల్లో కర్నాటక సీఎం సిద్ధరామయ్య, ప్రియాంక గాంధీ

అంతా ఇంతే!



పీకేలు ఇద్దరూ బాబు పక్షమే నన్నమాట

## పంజా విసురుతున్న కరోనా

- నెలలో 51 శాతం పెరిగిందన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ● ప్రపంచ వ్యాప్తంగా మళ్లీ విజృంభిస్తున్న కరోనా ● నెల రోజుల వ్యవధిలో 8.50 లక్షల కేసుల నమోదు ● ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 70 లక్షల మంది మృతి



6 లో

ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ పంజా విసురుతోంది. నెల రోజుల కాలంలో కేసుల సంఖ్య 52 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

## వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయి

- ఎన్ఆర్ఐ తెదేపా కార్యకర్త యశస్వి (యష్) బొద్దులూరి అరెస్ట్‌పై లోకేష్ ఆగ్రహం ● ప్రశ్నించే గొంతులను నిర్బంధాల ద్వారా అణిచివేస్తున్న జగన్ సర్కార్ ● నిరసనగా గుంటూరు సీఐడీ కార్యాలయం వద్ద ఆందోళన

ఎన్ఆర్ఐ తెదేపా కార్యకర్త యశస్వి (యష్) బొద్దులూరి అరెస్టును తెదేపా నేతలు ఖండించారు. అరెస్టుకు నిరసనగా గుంటూరు సీఐడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదిని హింసించినట్లు యష్‌తో సీఐడీ వ్యవహరించడం దుర్మార్గమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ విమర్శించారు. యష్ అరెస్టును ఖండిస్తున్నా. ప్రశ్నించే గొంతులను నిర్బంధాల ద్వారా అణిచివేయాలని వైకాపా ప్రభుత్వం అనుకుంటోంది. న్యాయం జరిగే వరకు విశ్రమించబోము. వైకాపాకి చివరి రోజులు దగ్గర పడ్డాయి అని లోకేశ్ మండిపడ్డారు.


7 లో



- లోకేశ్‌తో కలిసి హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చిన ప్రశాంత్ కిశోర్ ● ఉండవల్లిలో చంద్రబాబుతో సమావేశం ● మెటీరియలే మంచిది కాకపోతే మేస్త్రి ఏమి చేస్తాడంటూ అంబటి సెటైర్ ● మీ పని అయిపోయింది కాబట్టే గెలిచే టీడీపీని కలిశాడంటూ బొండా ఉమ రిప్లయ్

# మంత్రి అంబటి వ్యాఖ్యలకు బొండా ఉమ కౌంటర్

ఏపీ రాజకీయాలు నేడు కీలక మలువు తిరిగాయి. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఇప్పటివరకు వైసీపీ పక్షం అని భావించిన వారికి, నేడు చోటు చేసుకున్న పరిణామం అమితాశ్చర్యాన్ని కలిగించింది. హైదరాబాదు నుంచి నారా లోకేశ్ తో కలిసి విజయవాడ వచ్చిన ప్రశాంత్ కిశోర్... ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చారు. దాదాపు 3 గంటల పాటు సమావేశమై చంద్రబాబుకు ఓ నివేదిక అందించారు. కాగా, లోకేశ్ తో కలిసి ప్రశాంత్ కిశోర్ ఏపీకి రావడంపై మంత్రి అంబటి రాంబాబు వ్యంగ్యం ప్రదర్శించడం తెలిసిందే. మెటీరియలే మంచిది కాకపోతే మేస్త్రి ఏమి చేయగలడని సెటైర్ వేశారు. దీనిపై టీడీపీ సీనియర్ నేత బొండా ఉమ స్పందించారు. బాగా చెప్పావు అంబటి... వైసీపీ పని, మీ జగన్ పని అయిపోయింది కాబట్టే గెలిచే టీడీపీని కలిశాడు అంటూ ట్వీట్ చేశారు.

# వ్యూహం... ప్రతి వ్యూహం

- జగన్‌కు షాక్ ఇచ్చిన ప్రశాంత్ కిషోర్ ● జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలు నచ్చక టిడిపి మెట్లు తొక్కిన పీకే ● చంద్రబాబు అరెస్ట్ సమయంలో లోకేష్ ఢిల్లీ పారిపోయాడు అంటూ వైసిపి విమర్శనాస్త్రాలు ● ఢిల్లీలో సైలెంట్‌గా ఉంటూనే జగన్ అండ్ కోను చావుదెబ్బ కొట్టిన లోకేష్ ● కిలారు రాజేష్‌పై అనేక కేసులు పెట్టిన వైసిపి సర్కార్ ● పీకేని టిడిపి వైపు తిప్పడంలో కీలక పాత్ర పోషించిన కిలారు రాజేష్



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వ్యూహం విడుదల కు ముందే ప్రతి వ్యూహం అమలు అయ్యింది. ఎవరి పై అయితే జగన్ భవిష్యత్తు ఆధారపడి ఉందో అతనే ఇప్పుడు దూరం అయ్యాడు. ప్రశాంత్ కిషోర్ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖంగా వినపడే పేరు. ఓటమితో ఢీలా పడిన వైసిపికి జీవం పోసి చరిత్ర లో కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన వ్యక్తి ప్రశాంత్ కిషోర్. జగన్ అంటే పీకే.. పీకే అంటే జగన్ అంతగా వారి మధ్య అనుబంధం ఏర్పడింది. కానీ నాలుగున్నర ఏళ్లలో అంతా తారుమారు అయ్యింది. జగన్ తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశాంత్ కిషోర్ కోపానికి కారణం అయ్యాయి. అందులో ముఖ్యమైనది చంద్రబాబు అరెస్ట్. తాను వద్దన్నా జగన్ చంద్రబాబు ని అరెస్ట్ చేసి తనగొయ్యి తానే తవ్వుకున్నాడు అనేది పీకే వెర్షన్. దానితో పాటు కర్ణుడి చావుకి అనేక కారణాలు అన్నట్టు జగన్ తీసుకున్న అనేక ఒంటెద్దు నిర్ణయాలు ప్రశాంత్ కిషోర్ వైసిపి కి దూరం అవ్వడానికి కారణం అయ్యాయని అంటున్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో లోకేష్ ఢిల్లీలో ఉన్నాడు. అదే సమయంలో వైసిపి లోకేష్ని ట్రోల్ చేసింది. లోకేష్ ఢిల్లీ పారిపోయాడు అంటూ పెద్ద ఎత్తున విరుచుకుపడింది. అయితే లోకేష్ ఎక్కడా హడావిడి పడకుండా ఒక పరిణితి చెందిన నాయకుడిలా వ్యవహరించారు. అనేక రాజకీయ ప్రతి వ్యూహాలు అమలు చేయడానికి ఢిల్లీని వేదికగా వాడుకున్నాడు. జగన్ పట్ల పీకే అసంతృప్తిగా ఉన్నాడు అనే విషయాన్ని గమనించిన లోకేష్ తన మిత్రుడు కిలారు రాజేష్ ని అస్త్రంగా ప్రయోగించాడు. అంతా వారు అనుకున్నట్టే జరిగింది. ఢిల్లీ లోనే జగన్ పతనానికి నాంది పడింది. ఒక పక్క చంద్రబాబు ని జగన్ అరెస్ట్ చేయించాడు అంటూ వైసిపి వారు సంబరాలు చేసుకుంటున్న సమయంలోనే లోకేష్ 2024 ఎన్నికలు గెలవడానికి కావాల్సిన అన్ని అస్త్రాలు సిద్ధం చేసుకున్నాడు. కిలారు రాజేష్ చాపకింద నీరులా ప్రశాంత్ కిషోర్ ని లోకేష్ దగ్గరకి తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. వాస్తవానికి ప్రశాంత్ కిషోర్ చంద్రబాబు అరెస్ట్ అయిన సందర్భం నుండే లోకేష్ తో కలిసి పనిచేయడం మొదలు పెట్టాడు. నిజం గెలవాలి కార్యక్రమాన్ని డిజైన్ చేసి చంద్రబాబు సతీమణి భువనమ్మని ప్రజల్లోకి తీసుకెళ్లడం, అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టడంలో ప్రశాంత్ కిషోర్ లోకేష్ కి నిత్యం సూచనలు చేస్తూ వచ్చారని సమాచారం. ఢిల్లీలో లోకేష్, కిలారు రాజేష్ వైసిపి ని డ్యామేజ్ చేసే అతి పెద్ద ప్రణాళిక అమలు చేస్తున్నా ఢిల్లీ లో మేము తోపులం అని చెప్పుకునే వైసిపి నాయకులు, ఇంటెలిజెన్స్ వారు ఈ విషయాన్ని గమనించకపోగా లోకేష్ భయపడి దాక్కున్నాడు అంటూ జగన్ ని తప్పుదోవ పట్టించారు. అదే నిజం అని నమ్మిన జగన్ పీకే ప్యాకప్ అనే విషయాన్ని గమనించలేకపోయాడు. ఒక పక్క టికెట్లు లేవని చెప్పడంతో ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తున్నారు. ఎంతో మంది టిడిపిలోకి టచ్ లోకి వెళ్లి సీట్ల కోసం లాబీయింగ్ మొదలు పెట్టారు. మరో పక్క వైసిపి కి ప్రధాన బలంగా ఉన్న పీకే కూడా జంప్ అవ్వడంతో వచ్చే ఎన్నికల్లో వై నాట్ 15 సీట్స్ అనే పరిస్థితికి వైసిపి చేరుకుంది. ఇదంతా జగన్ అహంకారం, అసమర్థత వలనే జరిగింది కనీసం పీకే ని కూడా కాపాడుకోలేడా అంతేలే అమ్మ, చెల్లి వెళ్లిపోయారు పీకే ఆలస్యంగా కళ్లు తెరిచినట్టు ఉన్నాడు అంటూ వైసిపి నాయకులు ఆఫ్ ది రికార్డ్ గుసగుసలు ఆడుకుంటున్నారు. లోకేష్, కిలారు రాజేష్ ప్రతి వ్యూహం అమలు చెయ్యడంలో విజయవంతమయ్యారు. వైసిపి ని డిఫెన్స్ లో పడేయడంలో సూపర్ సక్సెస్ అయ్యారు. అంతా అద్భుతంగా ఉందని చెప్పే సలహాదారుల వల్లే జగన్ కి ఈ దుస్థితి వచ్చిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## జిల్లా పారిశ్రామిక ప్రగతికి మైలురాయి

# సెంచురీ పరిశ్రమ

- మొదటి రోజు జిల్లా పర్యటనలో గోపవరం వద్ద సెంచురీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమకు ప్రారంభోత్సవం ● 100 ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్




బద్వేలు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : బద్వేలు నియోజకవర్గంలో ఏర్పాటైన సెంచురీ పరిశ్రమ జిల్లా పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయి అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివర్ణించారు. శనివారం గోపవరం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ పార్క్ లో నూతనంగా నిర్మించిన సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ఉత్పత్తి యూనిట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లాంజ్ రూమ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సెంచరరీ ప్లై కంపెనీకి సంబంధించిన వీడియోను తిలకించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎంపీ అవినాష్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డా. దాసరి సుధ, అడా ఛైర్మన్ గురుమోహన్, ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ విజయ ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, సెంచూరీ ప్లై వుడ్ ఛైర్మెన్ సజ్జన్ బజంకా, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేశన్ బజంకా, ప్రెసిడెంట్ హిమన్షు, వైస్ ప్రెసిడెంట్ తుషార్ పట్నాయక్, ఎక్జిక్యూటివ్ అసిస్టెంట్ అంకిత్ బంటియా, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పాల్గొన్నారు. బద్వేలు నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో గోపవరం మండల పరిధిలో ఏర్పాటైన ఇండస్ట్రియల్ పార్కులో అన్ని మౌలిక సదుపాయాలతో సహా ఎకరా రూ.15 లక్షల రాయితీ ధరతో ఏపీఐఐసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 100 ఎకరాల విస్తీర్ణంలో సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ (సీపీఎల్) పరిశ్రమ ఏర్పాటయింది. రూ.956.00 కోట్ల మేర పెట్టుబడితో రూపుదిద్దుకున్న ఈ సీపీఎల్ పరిశ్రమలో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డ్ , హై ప్రెజర్ లామినేట్స్ ఉత్పత్తిని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. కాగా చెక్క పలకలు, అలంకరణ సంబంధ వుడ్ షీట్స్ తయారీలో దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సెంచరీ ప్యానెల్స్ లిమిటెడ్ సంస్థ 2266 మందికి పైగా ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ఈ ప్రాంతంలో ఏర్పాటైంది. స్వలాభం కోసమే కాకుండా బద్వేలు నియోజకవర్గ పరిసర ప్రాంత రైతులకు లబ్ది చేకూర్చేలా కంపెనీ ఉత్పత్తికి అవసరమైన ముడి సరుకును రైతుల నుండే నేరుగా కొనుగోలు చేస్తోంది. భవిష్య అవసరాల కొరతను తీర్చేందుకు గాను ఈ కంపెనీ ద్వారా రానున్న 8 ఏళ్లలో 80,000 ఎకరాల భూమిలో చెట్లను పెంచేందుకు స్థానిక రైతులను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే 1000 మంది రైతులకు సబంధించి 5000 ఎకరాల్లో రాయితీ ధరతో చెట్లను నాటడానికి అవకాశం కల్పించారు. సీపీఎల్ పరిశ్రమకు నీటి అవసరాలకు గాను ప్రభుత్వం బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ నుండి 0.07 టీఎంసీల నీటిని కూడా కేటాయించారు. అందుకోసం రిజర్వాయర్ నుండి ప్లాంట్ సైట్ వరకు రూ.45 కోట్లతో వాటర్ పైప్ లైన్ కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నిరంతారాయ విద్యుత్ సరఫరా కోసం ఏపీ ఐఐసి ద్వారా రూ.19.11 కోట్లు వెచ్చించి 132 కెవి విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో అగ్రోస్ డిస్టిక్ మేనేజర్ విజయకుమార్,ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.హెచ్. వెంకట సుబ్బయ్య, ఏపీ ఐఐసి ఈ.ఈ శ్రీనివాస మూర్తి, ఆర్డీవో వెంకట రమణ పాల్గొన్నారు.

# సమగ్ర ప్రణాళికతో సాధారణ ఎన్నికలు

- శూన్య దోష ఓటర్ల జాబితాతో వివాద రహిత ఎన్నికలు ● పోలింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్వీప్ ● ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పక్షపాతమే కీలకం ● ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ కుమార్ వ్యాస్ నేతృత్వంలోని బృందం ● ఎస్ఎస్ఆర్-2024, ఎన్నికల సన్నద్ధతపై విజయవంతంగా ముగిసిన సమీక్ష ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో నోటిఫికేషన్ వచ్చే నాటికే 360 డిగ్రీ-సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, దీనివల్ల ఎలాంటి గందరగోళానికి తావులేకుండా శాంతియుత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు వీలవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ కుమార్ వ్యాస్ల నేతృత్వంలోని బృందం జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు; ఎస్పీలకు దిశానిర్దేశం చేసింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024, సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై శుక్రవారం నోవాటెల్లో ప్రారంభమైన సమీక్షా సమావేశం శనివారం కూడా కొనసాగింది. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితీష్ కుమార్ వ్యాస్; స్వీప్ డైరెక్టర్ సంతోష్ అజ్మేరా, ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అండర్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ (ఎక్స్పెండిచర్) యశ్వేంద్ర సింగ్తో పాటు ఏపీ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా, అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎంఎన్ హరేంధిర, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, స్టేట్ పోలీస్ నోడల్ అధికారి వినీత్ బ్రిజ్లాల్ తదితరులు హాజరయ్యారు.




**ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి :** జిల్లాల్లోని అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ ప్రక్రియ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వారి ఫిర్యాదుల పరిష్కారం, వివిధ ఫారాల పరిష్కారం, ఇంటింటి సర్వే, అనామలీస్, ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, డిస్పాచ్, రిసీట్, ట్రైనింగ్ సెంటర్లు, ఎన్నికల సిబ్బంది, శిక్షణ తదితరాలపై శుక్రవారం 19 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా శనివారం ఉదయం నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, ఎన్టీఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తమ జిల్లాల ఎస్ఎస్ఆర్-2024 పురోగతిని, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలను తెలియజేశారు. సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రస్ఫుటించేలా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సన్నద్ధత, నిర్వహణలో ప్రతి దశలోనూ అప్రమత్తత అవసరమని, పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమని స్పష్టం చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేస్తున్న ఏర్పాట్లతో నిష్పక్షపాతం, నైతికత ప్రస్ఫుటమవ్వాలని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికలను కొత్తగానే భావించి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలన్నారు.

**శూన్య దోష ఓటర్ల జాబితాతో పూర్తిస్థాయి ఫలితాలు :** ఎన్నికల నిర్వహణలో దోష రహిత ఓటర్ల జాబితా కీలకమని, ఇలాంటి జాబితాతో ఎన్నికలకు వెళ్లడం వల్ల వివాద రహితంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయొచ్చని ఈసీఐ అధికారులు పేర్కొన్నారు. జాబితాలో ఎక్కడా ఒక్క డెత్ కానీ, డబుల్ ఎంట్రీ కానీ ఉండకుండా ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ జరగాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులను క్షుణ్నంగా పరిశీలించి.. పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే ప్రతి మెటీరియల్ను మైక్రో ప్లాన్కు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల అధికారులు, పౌరులు, అభ్యర్థులకు ఉపయోగపడే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వేదికలపై పూర్తిస్థాయి అవగాహన అవసరమని స్పష్టం చేశారు. లొకేషన్ మేనేజ్మెంట్ (డిస్పాచ్ సెంటర్, రిసీట్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్లు, కౌంటింగ్ కేంద్రాలు, ట్రైనింగ్ సెంటర్లు)కు సంబంధించి కూడా పటిష్ట ప్రణాళిక ఉండాలన్నారు. డాక్యుమెంటేషన్ ప్రక్రియ కూడా అత్యంత ముఖ్యమన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యే సిబ్బందికి సమర్థవంతమైన మాస్టర్ ట్రైనర్లతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూంలు కూడా ఎన్నికల నిర్వహణలో కీలకంగా నిలుస్తాయన్నారు.

**ప్రతి ప్రాంతానికీ ప్రత్యేక స్వీప్ ప్రణాళిక :** గత ఎన్నికల్లో నియోజకవర్గాల వారీగా, పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగ్ శాతాలను విశ్లేషించుకొని ఆయా ప్రాంతాలనుబట్టి, కారణాలకు అనుగుణంగా ప్రత్యేక సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. వల్నరబులిటీ ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, వల్నరబులిటీకి గల కారణాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియా ఫిర్యాదుల పరిష్కారం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ), ఎథికల్ ఓటింగ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోల్ డే మేనేజ్మెంట్, ఎన్ఫోర్స్మెంట్ తదితరాలపైనా భారత ఎన్నికల సంఘం ప్రతినిధులు మార్గనిర్దేశనం చేశారు.

## వేగంగా మారుతున్న

# మంగళగిరి రాజకీయం



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మంగళగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర రాజకీయాలకు కీలకంగా మారిన రాజధాని అమరావతి లో ప్రధానమైన మంగళగిరి నియోజవర్గంలో జరుగుతున్న పరిణమాలు ఊహించని విధంగా మలువులు తిరుగుతున్నాయి. టిడిపి నుండి వీడి వైసీపీలోచేరిన గంజి చిరంజీవి కి ఇటీవల వైసీపీ నియోజకవర్గ సమన్వకర్తగా భాధ్యతలు అప్పగించారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆళ్ల రామకృష్ణారెడ్డి కి స్వపక్షం నుండే తీవ్రస్థాయిలో వ్యతిరేకత పెల్లుబికటంతో రెండు నెలల క్రితమే ఆధిష్టానం తప్పించే ప్రయత్నం చేసింది. ముందుగానే పసిగట్టిన ఆర్కే ఇటీవల ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసి ఆధిష్టానంతో పాటు అనుచర వర్గానికి షాక్ ఇచ్చారు.

**వైసీపీకి షాక్ ఇస్తున్న ద్వీతీయ శ్రేణి నాయకులు :** ఉండ్వి నివాసంలో శ్నివారం టిడిపి జాతీయ ప్ర్ధాన కార్ర్శి నారా లోకేష్ స్మంలో వైసీపీ నేత్లైన గుంటూరు జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు సంకా బాలాజీ గుప్తా, మంగ్గిరి మాజీ కౌన్సిల్ మంద్రు రమాదేవి-మండ రాము, మంగళగిరి వస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘం అధ్యక్షులు పెండెం శివరామ కృష్ణ (సిటీ కేబుల్) లు తెలుగుదేశం పార్టీలో చేరారు.

**మంగళగిరిని మరింత బలోపేతం చేస్తున్న లోకేష్ :** ఓడిన చోటే గెలవాలనే తపనతో మంగళగిరి నియోజకవర్గంపై పట్టు సాధించి రానున్న ఎన్నికలలో బరిలోకి ఎవరొచ్చిన ఓటమి తప్పదనే సంకేతాలు పంపిస్తున్నారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గంలో బలమైన పునాదులు వేసుకున్న లోకేష్ భారీ మెజార్టీతో గెలిచే దిశగా అడుగులు వేస్తున్నారు. యువగళం పాదయాత్ర పూర్తి చేసుకుని వచ్చిన లోకేష్ మంగళగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు.

# ఓటర్ల జాబితాలో అక్రమాలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఓట్ల నమోదులో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అక్రమాలపై ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐ)అధికారులకు వైయస్సార్ సిపి ఫిర్యాదుచేసింది. వాటిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరింది. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు విజయవాడ నోవాటెల్ లో పలు సమావేశాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను మంత్రులు మేరుగ నాగార్జున, జోగిరమేష్, ఎంఎల్ ఏలు పేర్నినాని, కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంఎల్ సి లేళ్ళ అప్పిరెడ్డి కలసి పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. మై పార్టీ డాష్ బోర్డు .కామ్ ద్వారా ఏపిలో అక్రమ ఓటర్ ప్రొఫైలింగ్ ద్వారా ఓటర్ల కులం దగ్గర నుంచి అన్ని అంశాలను సేకరించడం చట్టాన్ని ఉల్లంఘించడమే. సేకరించిన డేటా అంతా విదేశాలల్లో ఉన్న సర్వర్ లో ఉంచిన విషయాన్ని కూడా ఈసి దర్యాప్తు చేయాలి. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ వ్యక్తిగత ఓటర్ ను తెలుగుదేశం పార్టీ ప్రలోభాలకు గురిచేస్తోంది.ఓటర్ ధృవీకరణ ముసుగులో టిడిపి వ్యక్తిగత డేటాను సేకరిస్తోంది.టిడిపి మేనిఫెస్టో.కామ్ ద్వారా వాటిని సేకరిస్తుంది.ఇది చట్టవిరుద్ధం. టిడిపి చేస్తున్న ఓట్ల డబుల్ ఎంట్రీల గురించి, తెలంగాణాలో ఓటుహక్కు వినియోగించుకున్న టిడిపి సానుభూతి పరుల ఓట్లను ఏపిలో నమోదు చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. టిడిపి ఎలక్ట్రోరల్ సెల్ కోఆర్డినేటర్ కోనేరు ప్రసాద్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం అందించి తప్పుదోవ పట్టిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఈ ఉల్లంఘనలపై విచారణ చేయాలని,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వైయస్సార్ సిపి ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. అనంతరం మీడియాతో శాసనసభ్యులు పేర్ని నాని మాట్లాడుతూ ఓట్ల నమోదులో టిడిపి చేస్తున్న అవకతవకల పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని తెలియచేశారు. ముఖ్యంగా తెలంగాణాలో ఓట్లు ఉన్న వాళ్ళకి ఇక్కడ తొలగించాలని కోరాం. అక్కడ ఓటు హక్కు వినియోగించి మళ్ళీ ఇక్కడ ఓటు నమోదుకు టిడిపి ప్రయత్నం చేస్తుందన్నారు. చట్టప్రకారం ఓట్ల డబుల్ ఎంట్రీ అనేది క్రిమినల్ చర్య అని తెలియచేశారు.

# పార్టీ క్యాడర్‌లో జగన్‌పై వ్యతిరేకత



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్తో కలిసి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రశాంత్ కిషోర్ అక్కడి నుంచి నేరుగా చంద్రబాబు వద్దకు వెళ్లారు. లోకేశ్ కారులోనే ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి ప్రశాంత్ కిషోర్ వెళ్లటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ వైసీపీ తరఫున ఎన్నికల వ్యూహకర్తగా ప్రధాన పాత్ర పోషించారు. చంద్రబాబు – ప్రశాంత్ కిషోర్ భేటీ పై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్ తరఫున ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహాన్ని అమలు చేశారు. తాజాగా ప్రశాంత్ కిషోర్ చంద్రబాబుతో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో పెను చర్చకు దారితీసింది. ఇటీవల యువగళం పేరిట రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన నారా లోకేశ్, పార్టీ ఎన్నికల సన్నద్ధతపై వివిధ స్థాయిల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ముందే సోషల్ మీడియాను మరింత బలోపేతం చేసేందుకు యత్నిస్తున్నారు. ఇప్పటి వరకూ టీడీపీ తరఫున రాబిన్ శర్మ ఎన్నికల వ్యూహకర్తగా ఉన్నారు. షో టైమ్ కన్సల్టెన్సీ పేరిట ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి రాబిన్ శర్మ రాజకీయ వ్యూహకర్తగా వ్యవహరిస్తున్నారు. ప్రశాంత్ కిషోర్‌తో పాటు రాబిన్ శర్మ టీం సభ్యులు కూడా చంద్రబాబు నివాసానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి దారితీసే పరిస్థితులపై ఇప్పటికే ఐ ప్యాక్ టీం జగన్‌కు పలు నివేదికలు పంపినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, తప్పుడు విధానాలు, ప్రజావ్యతిరేకతపై పీకే బృందం పలు నివేదికలు జగన్‌కు అందజేసింది. రాష్ట్రంలో వైసీపీ పరిస్థితిపై ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది. రాష్ట్రంలో మారిన పరిస్థితులు, ఆయా వర్గాల్లో వ్యతిరేతపై జగన్‌కు నివేదించింది. ప్రశాంత్ కిషోర్ సూచనలను, హెచ్చరికలను సీఎం జగన్ పట్టించుకోలేదనే చర్చ జరుగుతుండగా తాజాగా చంద్రబాబుతో ప్రశాంత్ కిషోర్ భేటీపై ఉత్కంఠ నెలకొంది.

**పార్టీ క్యాడర్లో జగన్పై తీవ్ర వ్యతిరేకత :** ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ – చంద్రబాబు సమావేశం ముగిసింది. దాదాపు 3 గంటలపాటు చంద్రబాబు–ప్రశాంత్ కిషోర్ చర్చించారు. అనంతరం ప్రశాంత్ కిషోర్ చంద్రబాబు నివాసం నుంచి గన్నవరం బయలుదేరారు. లోకేశ్తో కలిసి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లారు. చంద్రబాబు, ప్రశాంత్ కిషోర్ మధ్య కీలక అంశాల ప్రస్తావన వచ్చినట్లు తెలుస్తోంది. జగన్ ప్రభుత్వంపై లోతైన విశ్లేషణతో ప్రశాంత్ కిషోర్ నివేదిక ఇచ్చారు. ఆయా వర్గాలు, అంశాల వారీగా ప్రభుత్వ బలాబలాలు వివరించారు. వైసీపీ ప్రభుత్వ విధానాలపై యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పీకే తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపే పలు అంశాలు వివరించారు. నిరుద్యోగం, ధరలు ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతాయని విశ్లేషించారు. విద్యుత్ ఛార్జీలు, పన్నుల బాదుడు తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
24 డిసెంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

## వినియోగ దారుల హక్కుల పరిరక్షణ ఎప్పటికి?

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు.

నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు.

వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ-జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి.

జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు.

రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

# శ్వేతపత్రాల విడుదల కోసం కోట్లు ఖర్చు ఎందుకు?



■ గత ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి న్యాయ విచారణ జరపాల్సిందే
■ గణాంక వివరాలు పొంతన లేకుండా, శ్వేతపత్రాలలో గందరగోళం
■ తప్పిదాలతో రూపొందించిన పత్రాలతో తెలంగాణ బ్రాండ్ ఇమేజీకి దెబ్బ
■ తాజా తెలంగాణ శాసన సభ తొలి సమావేశాల పనితీరు పై సర్వత్రా చర్చ
■ అనవసర కాలయాపన,వ్యర్థ ప్రసంగాలు చేయటం తప్ప సాధించింది ఏముంది?,

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

కాంగ్రెస్ శాసన సభ తొలి సమావేశాలలో ప్రభుత్వం తరపున శ్వేతపత్రాల విడుదల కోసం కోట్లు ఖర్చు చేసింది.దీనికి బదులుగా పత్రికా ప్రకటన విడుదల చేస్తే సరిపోయేది.గత బీఆర్ ఎస్ ప్రభుత్వం అవినీతికి, అధికార దుర్వినియోగానికి పాల్పడి ఉంటే న్యాయ విచారణకు ఆదేశించటానికి ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకొంటే సరిపోయేది.దానికోసం తాత్కాలికంగా శాసన సభ సమావేశాలు నిర్వహించి సెల్ఫ్ గోల్ చేసుకోవాలసిన అవసరం లేదు.

పైగా శ్వేత పత్రాలలో హడాహుడిగా పొందుపరచిన గణాంక వివరాలు పొంతన లేకుండా, గందరగోళంగా ఉన్నాయి. ఒకేఅంశం పై ఒక పేజీలో వివరించిన గణాంక వివరాలు...మరోపేజీలో వివరించిన గణాంక వివరాలతో సరిపోవటం లేదు. కాగ్ నివేదికలు ,పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ రిపోర్టులు వెల్లడించిన వివరాలతో ,ప్రభుత్వం గతంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ వివరాలతో సరిపోలడం లేదని అక్బరుద్దీన్,హరీష్ రావులు శాసన సభలో సమర్థవంతంగా రుజువు చేశారు. పైగా ఈ శ్వేత పత్రాల వల్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయటానికే ఉద్ధేశ్యం కనపడిందే తప్ప నిజాలు చెప్పటానికి కాదన్నట్లుగా టీవీల్లో ఆసక్తిగా చూసే వారికి అర్థమైంది. అలాగే కాంగ్రెస్ తప్పిదాలతో రూపొందించిన శ్వేత పత్రాల వల్ల తెలంగాణ బ్రాండ్ ఇమేజీని దెబ్బతీసేలా ఉంది.

పైగా కాంగ్రెస్ తనకు తాను ప్రకటించిన హామీల నెరవేర్పుల గడువు సమీపించటంతో దిక్కుతోచక వాటికి పాక్షికంగా ఎగనామం పెట్టడానికి,లేదా వాయిదా వేయానికి, ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెప్పటానికి, సాకులు వెతకటానికి, ప్రయత్నించినట్లు కనపడుతుంది. ఎన్నికల్లో గెలవటం కోసమే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదాయ, వ్యయాలను సరిగ్గా అంచనాలు వేసుకోకుండానే పోటా,పోటీగా అనేక అలవికాని వాగ్ధానాలు చేసింది.ఇప్పుడు వాటిని నెరవేర్చే మార్గం తోచక , బీఆర్ఎస్ ను నిందిస్తుంది.గత పదేళ్ళుగా రాష్ట్రానికి ఉన్న అప్పుల గురించి ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న కాంగ్రెస్ కు ముందుగా తెలియదా?అధికారంలోకి వచ్చాక ఇప్పుడే కొత్తగా అప్పులున్నాయని తెలుసుకున్నారా? బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జట్ నివేదికలలో ఈ వివరాలు ఏలాగూ ఉంటాయి కదా! రిజర్వ్ బ్యాంక్ నివేదికలు,కాగ్ నివేదికలు ,శాసన సభ అకౌంట్స్ కమిటీ రిపోర్టులు కూడా ఈ వివరాలను అందిస్తాయి కదా! దీనికోసం శాసన సభలో శ్వేత పత్రంలో కొత్తగా కనిపెట్టిన విషయాలు ఏమీఉంటాయి? అనవసర కాలయాపన,వ్యర్థ ప్రసంగాలు చేయటం తప్ప సాధించింది ఏముంది?,మొత్తం మీద కేటీఆర్,హరీష్ రావు, అక్బరుద్దీన్ లు విడివిడిగా, కలసి కాంగ్రెస్‌ను ఉతికి ఆరేసారు. కాంగ్రెస్ మంత్రులు వారి వాగ్ధాటికి తట్టుకోలేక తెల్లమొఖాలు వేసారు.ఎవరూ బిఆర్ ఎస్ పథకాల అమలుతీరు,గణాంకాల వివరాలను అధ్యయనం చేసి సభకు వచ్చినట్ల కనపడ లేదు.తమకు తోచిన తలోమాట పొంతన లేకుండా మాట్లాడి సెల్ఫ్ గోల్ చేసుకొని శాసన సభ లో కొత్త శాసన సభ్యుల ముందు,ప్రజల ముందు తొలి సమావేశం లోనే నవ్వులపాల య్యారు.శాసన సభలో ఒకటి అని,పదిమాటలు పడటం తప్ప కాంగ్రెస్ ఏం సాధించింది? పోనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అప్పులు చేసిందా? 2014 కంటే ముందు పరిపాలించిన కాంగ్రెస్ అప్పులు చేయకుండానే రాష్ట్రాన్ని ,దేశాన్ని పాలించిందా?రేపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ సంస్థ నుండీ అప్పులు తీసుకోకుండానే తాను ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చగలుగు తుందా? రాష్ట్ర అభివృద్ధికి,సంక్షేమ పథకాల అమలు చేయటానికి అప్పులు చేయటం అనివార్యం.

ఇక బీఆర్ఎస్ అవినీతి గురించి బయటపెట్టదలుచుకుంటే శాసన సభలో చర్చలెందుకు? ముఖ్యమంత్రి నేరుగా సీబీఐ విచారణకు లేదా జుడీషియల్ విచారణను కోరవచ్చు కదా? దోషులుగా తేలితే చట్టప్రకారం చర్యలు చేపట్టవచ్చు కదా! దానికి ఇంత హంగామా సృష్టించటం దేనికి? పబ్లిసిటీ స్టెంట్ తప్ప. గత కాంగ్రెస్ నాయకులు 75 ఏళ్ళుగా రాష్ట్రంలో,దేశంలో అవినీతికి పాల్పడలేదా? బీజేపీ ఇప్పుడు విచారణకు ఆదేశిస్తే ఒక్కరైనా నీతిమంతుడు కాంగ్రెసులో మిగులుతాడా? మొన్న ఎన్నికలలో ఎన్నికల నియమావళి అనుసరించే యం.యల్.ఏ.లు అందరూ కాంగ్రెస్ నుండి గెలిచారా? “డబ్బు, మందు” పంచకుండానే, కేవలం ప్రజాభిమానంతోనే గెలిచారా? గొంగడి లో అన్నం తింటూ వెంట్రుక వచ్చిదనటం ఎందుకు? కాంగ్రెస్ లో అవినీతి, అసమర్థత,కుటుంబ పాలన, లేకపోతే రాష్ట్రంలో తెలుగు దేశం, బీఆర్ఎస్ పార్టీలు పుట్టేవే కావు కదా! కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేదే కాదు కదా?తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలు పేరుతో ,అధిక ఆదాయం కోసం గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలకు భిన్నంగా కాంగ్రెస్ పాలన చేయగలదా? అలా చేయగలదు అంటే ఈ క్రింది చర్యలు వెంటనే చేయాలి :

1.ప్రజల ఆరోగ్యం, నైతిక విలువల పెంపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను సంపూర్ణంగా తొలగించి మద్యనిషేధాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి. 2.ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యా సదుపాయాలను ప్రజలకు అందించాలి. 3.గత ప్రభుత్వం కొన్ని వర్గాలకు చౌకగా విక్రయించిన,ప్రభుత్వ భూములను తిరగి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలి. 4.ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులుకు పోలీసు బందోబస్తు పేరుతో వెచ్చిస్తున్న కోట రూపాయల అదనపు ఖర్చును రద్దు చేయటం లేదా పరిమితం చేయాలి. 5.ప్రజల ఆరోగ్యం, నైతిక విలువలకు నష్టం చేకూర్చే సిగరేట్, బీడీ, గుట్కా, ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకాలను, వ్యాప్తిని రాష్ట్రంలో నిషేధించాలి.గంజాయి, డ్రగ్స్ ఇతర రూపాలను అరికట్టగలగాలి. 6.యువతను నిర్వీర్యం చేస్తూ భ్రష్టు పట్టిస్తున్న క్లబ్బులు, పబ్బులను నిషేధించాలి. 7. గత ప్రభుత్వం దేశం లోనే అతి భారీగా పెంచిన ముఖ్యమంత్రి,మంత్రులు, శాసనసభ్యుల వేతనాలు,ఇతరఅలవెన్సులు, పెన్షన్లు , ప్రభుత్వ అదనపు సౌకర్యాలలో కోత విధించాలి. 8.గత పాలనలో రాజకీయ నాయకుల,ఉన్నత ప్రభుత్వ అధికారుల భూకబ్జాలు,అవినీతి పైన ప్రస్తుత హైకోర్ట్ న్యాయమూర్తితో సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలి. నయీమ్ కేసులు,సినిమా నటుల డ్రగ్ కేసులను తిగతోడి, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ డబ్బు విలువ వివరాలను ప్రజలకు వెల్లడించాలి. 9.ప్రస్తుత శాసనసభ్యులు తమ ఆస్తిపాస్తులను బహిరంగంగా ప్రకటించాలి.ఐదేళ్ళ తరువాత వారి ఆస్థుల పెరుగుదలపై ప్రజలు అంచనాకు వచ్చేలా స్పష్టంగా ప్రకటించాలి. 10.ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన అన్నిరకాల పోలీసు కేసులను తక్షణం ఎత్తివేయాలి. “ఉపా “ లాంటి అక్రమ చట్టాలను రాష్ట్రంలో అమలుచేయరాదు.పౌరహక్కులకు, మానవ హక్కుల పరిరక్షణ అమలుకు కృషి జరగాలి. 11.పెండింగ్ ఉద్యోగ ఖాళీలను ప్రకటించి వెంటనే టి.ఎస్.పి.ఎస్.సి. ని ప్రక్షాళన చేయాలి. కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ వ్యలస్థలను రద్దు చేయాలి.పర్మెనెంట్ ఉద్యోగాలు క్రమ పద్ధతిలో ,నిర్ణీతకాల వ్యవధిలో భర్తీ చేయాలి.పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి.12. కవులు రైతుల సమస్యలను పరిష్కరించాలి.ధరణిలో లోపాలు సవరించాలి.ప్రభుత్వ భూములు నిరుపేదలకు పంచాలి.13.ఎన్నికలలో గెలవడంకోసం అమలు చేయలేని ఉచిత పథకాలను ప్రకటించిన వాటిలోఏవి నెరవేర్చటంలో సాధ్యం కాదో వాటిని గుర్తించి.వాటినిస్పష్టంగా ప్రజలకుచెప్పి, క్షమార్పణలు కోరి వాటిని రద్దు చేయాలి.అదేమీ ప్రభుత్వానికి తలవంపులు కాదు. నిజాయితీతో కూడిన ప్రకటన అవుతుంది.14.ఆహార పదార్థాల కల్తీ,ఔషదాల కల్తి,విత్తనాలలో కల్తీని, బ్లాక్ మార్కెటింగ్ లను, అరికట్టాలి.15. ప్రజలపై అధిక పన్నుల భారం మోపకుండా పొదుపుగా ప్రజా ధనాన్ని అవసరం మేరకే ఖర్చుచేయాలి. 16. కేసుల విచారణలో పోలీసు వ్యవస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి. ప్రభుత్వ జోక్యాన్ని 100శాతం నివారించాలి.పై చర్యలు తీసుకుంటే గత ప్రభుత్వంకంటే మిన్నగా ప్రజాభిమానాన్ని చూరగొని పదికాలాలపాటు అధికారంలో కొనసాగ గలుగుతుంది.

# ఉచిత పథకాలతో లాభం ఎవరికి?



■ ఉచితాలు ప్రజలను సోమరులుగా మార్చేవని నిపుణుల వాదన ■ దారిద్ర్య రేఖ దిగువ వారికి పథకాలందాలి ■ విద్య, వైద్యం ఉచితాలైతేనే ప్రజలకు లాభం ■ ప్రజాధనం పప్పు బెల్లాలుగా పంపకాలు చేస్తున్న తీరు ■ ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలంటే ఉపాధి కల్పించాలి

సత్య ఎంవిఎస్
హైదరాబాద్

రాజకీయాలు రాజకీయాలే.. ప్రజల నాడి ప్రజలదే. రాజకీయాల్లో నాయకులు మాటలు మార్చొచ్చు.. లేదా.. కుప్పిగంతులు వేయొచ్చు. కానీ, ప్రజల నాడిని మాత్రం పసిగట్టడంలో విఫలమవుతున్నారనేది తెలంగాణ సహా.. నాలుగు రాష్ట్రాల్లో జరిగిన తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే కళ్లకు కట్టాయి. ఇప్పుడు ఏపీ వంతు వచ్చింది. ఈ నేపథ్యంలో మరోసారి..పాత హామీలే తెరమీదికి వస్తున్నాయి. అన్ని పార్టీలూ దాదాపు.. పాత చింతకాయ్ పచ్చడి మాదిరిగా పాత హామీ లనే వల్లెవేస్తున్నాయి. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం ఆదేశిక సూత్రాల్లో ప్రజా సంక్షేమం పొందుపరుచబడింది. సమాజంలోని అట్టడుగు వర్గాలను, దారిద్ర్యరేఖకు దిగువన ఉండిపోయినవారిని ఆదుకునేందుకు, ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు, సామాజికంగా వారిని పరిరక్షించడంప్రభుత్వాల బాధ్యత. సంక్షేమపథకాలకు ఉదాహరణ విద్య, వైద్యం, గృహ వసతి, ఉపాధికల్పన, వృద్ధాప్య పింఛన్ వంటి వాటిని చెప్పొచ్చు. ఇవి ప్రజల నైతిక, ఆర్థిక, శక్తి సామర్థ్యాల అభివృద్ధికి దోహదపడేవిగా ఉండాలి. ఇక ఉచిత పథకాలపై ఎలాంటి స్పష్టత లేదు. అవి ప్రజలకు మంచివా, చెడ్డవా.. అనేది చెప్పడం కష్టం. మరోవైపు ప్రభుత్వం ప్రకటించే పథకాలు మంచివని కొందరు అంటుంటే.. ఇంకొందరు ప్రజలను సోమరులుగా మార్చేవని నిపుణుల వాదనలు ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక వందకు వంద శాతం హామీలు అమలవుతాయా..? చేస్తాయా..? అనేది ప్రశ్నలుగానే ఉంటున్నాయి. ప్రస్తుతకాలంలో పార్టీల పథకాలను రూపొందించే తీరు ఎలా తయారైందంటే, ప్రభుత్వ రాబడి, బడ్జెట్తో పనిలేదు. తెలంగాణలోనూ ఇదే తరహా సెంటిమెంట్లు, హామీలు తెరమీదకి వచ్చాయి.తెలంగాణ సెంటిమెంటును మరోసారి తెరమీదికి తెచ్చారు. అంతేకాదు.. ఇంకేముంది.. మేం లేకపోతే.. రాష్ట్రం ఏమై పోతుందో.. ప్రజలకు తిండి కూడా దొరకదని ఎన్నికల వేళ కీలక నాయకులు ప్రచారం హోరెత్తించారు. అయితే.. అన్నింటినీ గమనించిన ప్రజలు ఏం చేయాలో అదే చేశారు. కట్ చేస్తే.. ఏపీలోనూ ఇలాంటి కొన్ని హామీలు అపరిష్కృతంగా ఉన్నాయి. వీటిని మరోసారి తెరమీదికి తీసుకురావాలని.. కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. అయితే.. చిత్రం ఏంటంటే.. ఆయా హామీలను గతంలో ఈ పార్టీలు కూడా వదిలేసి నవే కావడం గమనార్హం. దీంతో ప్రజలు కూడా ఇప్పుడు ఆయా అంశాలపైనే చర్చిస్తున్నారు. ఉదాహరణ కు ప్రత్యేక హోదా. ఇది అన్ని పార్టీలూ వల్లెవేసిన ప్రధాన హామీ. ప్యాకేజీని పాచిపోయిన లడ్డూలతో ఒకరు పోలిస్తే.. మరొకరు ఇదే మహాద్భుతమని.. హోదాతో ఏం వస్తుందని అన్నారు. ఇక, తమను గెలిపిస్తే.. హోదా తప్పకుండా దిగి వస్తుందని మరికొందరు చెప్పారు. చివరా ఖరికి.. ఈ హామీని అటకెక్కించారు. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు వచ్చే సరికి.. ఈ హామీల కత్తులకే పదును పెడుతున్నారు. ఇక, పోలవరం, విశాఖ మెట్రో, వెనుక బడిన జిల్లాలు, కడప ఉక్కు.. ఇలా చెప్పుకొంటూ పోతే.. చాలానే ఉన్నాయి. కానీ ఇవన్నీ.. గత ఎన్నికల్లో ప్రధానంగా తెరమీదికివచ్చినవే. అయితే.. అవి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో వీటిపై జనాలు ఇప్పుడు ఆశలు వదిలేసుకున్నారు. సో.. ఇవి నెరవేరుతాయా? లేదా? అనేది పక్కన పెడితే.. వీటిని మాత్రం జనాలు లైట్ తీసుకుంటుండడం గమనార్హం. దీంతో వీటిని ప్రస్తావించడం కన్నా..కొత్త హామీలపై దృష్టి పెడితే బెటరేమో.. అంపోటాపోటీగా తమ మేనిఫెస్టోలో హామీల వరాలను ప్రకటిస్తున్నాయి. అధికారంలోకి వచ్చేందుకు పార్టీలు ఓట్ల కోసంసాధ్యం కాని హామీలు ఇస్తుండగా, పరోక్షంగా తిరిగి ప్రజలపైనే మోయలేని భారం మోపేలా తయారవుతాయని పేర్కొంటున్నారు. ఉచిత పథకాలు ప్రజల సమస్యలను తీర్చలేవు. వారి బతుకులను మార్చలేవు. ఉపాధి, ఉద్యోగ కల్పనతో పాటు విద్య, వైద్యం, గృహ వసతి లాంటివి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా, అవకాశాలు పెంపొందేలా చేయడమే ప్రభుత్వ బాధ్యతగా పాలన ఉండాలి. రైతుబంధు పెద్దలకు కూడా ఇస్తూ పోతే చివరకు రాష్ట్రం అప్పుల పాలవుతుంది. ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలంటే ఉపాధి కల్పించాలి. జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి. నాణ్యతతో కూడిన విద్య, వైద్యం అందించాలి. సామాజిక, ఆర్థిక కోణాలో అభివృద్ధిని కాంక్షించాలి. అంతేకానీ ఓట్ల కోణంలో కాదు. ప్రజల్లో శక్తి సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధిని కల్పిస్తూ.. వారు కష్టపడేలా చేస్తేనే వాస్తవంగా అభివృద్ధి సాధ్యమవుతుంది. జనాకర్షణ పథకాలు కాకుండా ప్రజా సంక్షేమాభివృద్ధి పరంగా పథకాలను అమలు చేస్తే సమ సమాజం సాక్షాత్కారమవుతుంది. ఒక తరంలో పేదరికాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ, తరతరాలుగా పేదరికంలో మగ్గిపోతుండటమంటే అది సామాజిక నేరంగానే చూడాల్సి ఉంటుంది. అది పార్టీలు, పాలకులు సంక్షేమం పేరిట చేసిన పాపంగానే పరిగణించాలి. ఇకనైనా పాలకులు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభం వైపు నెట్టేయకుండా..దుబారా పథకాలపై హామీలు ఇవ్వకుండా.. ప్రజల శక్తి సామర్థ్యాలపై, కొనుగోలు శక్తిని పెంచుకునే ఆదాయ మార్గాలపై పథకాల ఆలోచన చేస్తే బాగుంటుంది.

# గాజా ఆకలితో ఆర్త నాదాలతో గజ గజ

■ తాగటానికి నీళ్లు కూడా కరువైన పరిస్థితి ■ రోగులకు వైద్యం అందించే స్థితిలో లేని వైద్యులు ■ ప్రసవించే స్త్రీలకు సహాయపడే పరికరాల లేమి ■ కానరాని యాంటీబయాటిక్స్ మరియు ఇతర ఔషధాలు ■ శిథిలాల కింద ఖననం కాబడ్డ పౌరులు

జనక మోహన రావు దుంగ
8247045230

(నిన్నటి తరువాయి)

ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు - ఈ భయంకరమైన గణాంకాల వెనుక వ్యక్తిగత పిల్లలు, మహిళలు మరియు పురుషులు ఉన్నారు” అని డబ్ల్యు ఎఫ్ పి చీఫ్ ఎకనామిస్ట్ ఆరిఫ్ హుస్సేన్ అన్నారు.ఈ సంక్షోభం సంక్లిష్టత, పరిమాణం మరియు వేగంతో కూడుకున్నది. ఎడ్యుకేషన్ కానాట్ వెయిట్ అనేది శరణార్థులు, అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన మరియు సంక్షోభ-ప్రభావిత పిల్లలకు “సంపూర్ణ అభ్యాస ఫలితాల”కు మద్దతు ఇచ్చే గ్లోబల్ బిలియన్-డాలర్ ఫండ్. ఎడ్యుకేషన్ అబౌ ఆల్ ఫౌండేషన్ బలహీనమైన మరియు అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో మరియు సంఘర్షణలలో సమ్మిళిత మరియు సమానమైన నాణ్యమైన విద్యను అందించడానికి పని చేస్తుంది.దీనిని ఖతార్ రాష్ట్ర మాజీ ప్రథమ మహిళ హర్ హైనెస్ షేఖా మోజా బింట్ నాసర్ స్థాపించారు.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాన్ని పొందేందుకు జరుగుతున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామని పౌరులు మరియు పౌర మౌలిక సదుపాయాలు రెండింటినీ రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అత్యవసర



పరిస్థితులు మరియు దీర్ఘకాలిక సంక్షోభాలలో విద్య కోసం యుయన్ ఫండ్ మరియు ఎడ్యుకేషన్ అబౌ ఆల్ ఫౌండేషన్, గాజాపై తక్షణ చర్యను కోరింది. వాటిలో విద్య ఒకటని, పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు మరియు వృత్తి మరియు శిక్షణా కేంద్రాలు తెరవవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అవసరమైన మరియు తక్షణ వైద్య, మానసిక-సామాజిక మరియు భావోద్వేగ పునరావాసం మరియు మద్దతు ద్వారా పిల్లలందరినీ యుద్ధం యొక్క ప్రభావాల నుండి రక్షించాలని భాగస్వాములు సంయుక్తంగా పిలుపునిచ్చారు. దుర్బలమైన పిల్లలు మరియు వైకల్యాలున్న పిల్లలతో సహా ప్రాణాలతో బయటపడిన వారికి సురక్షితమైన మరియు సమానమైన విద్య అందుబాటులో ఉండేలా పని చేయడంలో వారి నిబద్ధతను నొక్కి చెప్పారు. కొనసాగుతున్న యుద్ధం అనేక మంది పౌరులను చంపిందని మరియు విద్యా మరియు శిక్షణ,వృత్తి కేంద్రాలను కూల్చివేసి పాక్షికంగా నాశనం చేసిందని వారు పేర్కొన్నారు. 625,000 మంది విద్యార్థులు మరియు 22,000 మంది ఉపాధ్యాయులు పాఠశాల మూసివేతతో ప్రభావితమయ్యారు. రెండు నెలల పాటు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు మరియు విద్యా సౌకర్యాలపై దాడులు, ఫలితంగా గాజాలోని పిల్లలపై దీర్ఘకాల ప్రభావాలను చూపే విద్యకు పూర్తి అంతరాయం ఏర్పడుతుంది. అదనంగా, డిసెంబర్ 18 నాటికి 8,000 కంటే ఎక్కువ మంది పిల్లలు చంపబడ్డారు, “గాజాలో పిల్లలకు ఎటువంటి సురక్షితమైన స్థలం లేకపోవడాన్ని రుజువు చేస్తుంది” అని వారు తెలిపారు. విడిగా, సంఘర్షణ సమయంలో కూడా పిల్లలు నేర్చుకునేలా పని చేస్తున్న రెండు సంస్థలు జీవితాలను సంరక్షించడానికి మరియు పాలస్తీనా ప్రజల భవిష్యత్తు మరియు విద్యను కాపాడేందుకు మానవతావాద కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చాయి. గాజాలో తక్షణ మానవతావాద కాల్పుల విరమణ కోసం సెక్రటరీ జనరల్ పిలుపుని పాటెన్ పునరుద్ఘాటించారు మరియు అంతర్జాతీయ మానవతా మరియు మానవ హక్కుల చట్టాలకు అనుగుణంగా తక్షణ మానవతా సహాయం మరియు అక్కడి పౌరుల రక్షణ కోసం మరింత విజ్ఞప్తి చేశారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
24 డిసెంబర్ 2023


# చిదంబరం ఆధ్వర్యంలో 2024 ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ

- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటన
- మొత్తం 16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు
- సభ్యులలో కర్నాటక సీఎం సిద్ధరామయ్య, ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో సంచలన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ 2024లో జరిగే లోక్ సభ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించింది. ఈసారి ఎలా అయినా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే కృతనిశ్చయంతో పోరుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం నేతృత్వంలో 2024 ఎన్నికల మేనిఫెస్టో కమిటీని కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. మొత్తం 16 మంది సభ్యులతో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఈ కమిటీని ప్రకటించారు. ఇందులో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అజెండాను ఖరారు చేసే ఈ కమిటీలో కేంద్ర మాజీ మంత్రులు ఆనంద్ శర్మ, జైరామ్ రమేశ్, శశి థరూర్ కీలకంగా వ్యవహరించను న్నారు. ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చీఫ్ ప్రవీణ్ చక్రవర్తి, లోక్ సభలో పార్టీ డిప్యూటీ లీడర్ గౌరవ్ గొగోయ్, మణిపూర్ మాజీ ఉప ముఖ్యమంత్రి గైఖాం గమ్ తదితరులు కూడా కమిటీలో ఉన్నారు.



# జనవరి 6న గమ్యానికి ఆదిత్య ఎల్1

- అప్‌డేట్ ఇచ్చిన ఇస్రో ఛైర్మన్
- 120 రోజుల తరువాత గమ్యానికి ఆదిత్య ఎల్ 1 స్పేస్‌క్రాఫ్ట్
- త్వరలోనే అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించనున్న ఇస్రో
- సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఆదిత్య



గాంధీనగర్ : శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి సెప్టెంబర్ 2న విజయవంతంగా ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్‌పై ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఆదిత్య ఎల్1 మిషన్ జనవరి 6న సూర్యుడికి దగ్గరగా ఉండే ఎల్1 పాయింట్‌లోకి (లాంగ్రేజ్ పాయింట్) ప్రవేశిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు అంచనా వేశామని, కచ్చితమైన సమయాన్ని నిర్దిష్ట సమయంలో ప్రకటిస్తామని సోమనాథ్ చెప్పారు. గాంధీనగర్‌లో శుక్రవారం జరిగిన వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024లో సోమనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సోమనాథ్ ఆదిత్య ఎల్1 మిషన్‌కు సంబంధించిన సమాచారాన్ని పంచుకున్నారు.

కాగా, ఇటీవలే జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన సోమనాథ్ ఆదిత్య ఎల్1 మిషన్ జనవరి 7న ఎల్1 పాయింట్‌లో ప్రవేశిస్తుందన్న అంచనా వెల్లడించారు. భారత్ తొలి సౌండింగ్ రాకెట్ ప్రయోగించి 60 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సూర్యుడిపై అధ్యయనానికి భారత్ చేపట్టిన మొట్టమొదటి అంతరిక్ష ఆధారిత మిషన్ ఆదిత్య ఎల్ 1 అంతరిక్ష నౌక చివరి దశకు చేరుకుందని ఆయన తెలిపారు. అలాగే అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించేందుకు ఇస్రో ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసిందని ఆయన చెప్పారు. అమృత్‌కాల్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు భారతీయ అంతరిక్ష కేంద్రం పేరుతో భారత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామని సోమనాథ్ తెలిపారు. ఎల్1 పాయింట్‌లోకి స్పేస్‌క్రాఫ్ట్ ప్రవేశానికి ప్రస్తుతం చివరి సన్నాహాలు జరుగుతున్నాయని సోమనాథ్ చెప్పిన విషయం విదితమే కాగా, ఆదిత్య ఎల్1 మిషన్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి సెప్టెంబర్ 2న విజయవంతంగా ప్రయోగించారు. 125 రోజుల పాటు సుమారు 1.5 మిలియన్ కిలోమీటర్ల ప్రయాణం తరువాత ఎల్1లో ప్రవేశించడానికి సిద్ధమైంది.



## తెలంగాణలో ముగిసిన
# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌప్ది ముర్ము ప్ర్యట్న ముగిసింది. శీతాకాల విడిది నేపథ్యంలో ఈ నెల 18న రాష్ట్రానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రపతి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం హకీంపేట్‌లో రాష్ట్రపతికి తమిళి సై సౌందర్య రాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అధికారులు వీడ్కోలు పలికారు. అనంతరం ప్రత్యేక విమానంలో ఆమె ఢిల్లీకి పయనమయ్యారు.

# పంజా విసురుతున్న కరోనా

- నెలలో 51 శాతం పెరిగిందన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ
- ప్రపంచ వ్యాప్తంగా మళ్లీ విజృంభిస్తున్న కరోనా
- నెల రోజుల వ్యవధిలో 8.50 లక్షల కేసుల నమోదు
- ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 70 లక్షల మంది మృతి

జెనీవా : ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ పంజా విసురుతోంది. నెల రోజుల కాలం లో కేసుల సంఖ్య 52 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. గత నెల రోజుల వ్యవధిలో ప్రపంచ వ్యాప్తంగా 8.50 లక్షల కేసులు నమోదు అయ్యాయని సంస్థ వెల్లడించింది. వారిలో 1.18 లక్షల మంది ఆసుపత్రుల్లో చేరారని సంస్థ తెలిపింది. 3 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని సంస్థ చెప్పింది. మరి 1,600 మందికి పైగా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సంస్థ తెలిపింది. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా కరోనా సోకిన వారి సంఖ్య 77 కోట్లు దాటగా, 70 లక్షల మంది మరణించారని సంస్థ తెలిపింది. బహిరంగ ప్రదేశాలకు వెళ్లేటప్పుడు మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించేందుకు యత్నించాలని సంస్థ సూచించింది.

### దేశంలో తాజాగా 752 మందికి కరోనా పాజిటివ్

దేశంలో రోజురోజుకూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. పది రోజుల క్రితం రోజుకు పదీ ఇరవై లోపు నమోదైన కేసులు తాజాగా వందల్లోకి చేరాయి. వారం క్రితం మొత్తం బాధితుల సంఖ్య వందల్లో ఉండగా తాజాగా అది వేలల్లోకి చేరింది. మొన్న 350... నిన్న 640... గడచిన 24 గంటల్లో నమోదైన కొత్త కేసుల సంఖ్య శనివారానికి 752కు చేరింది. దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 3,420 కాగా వాటిలో ఎక్కువ శాతం కేరళలోనే నమోదు అయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. అయితే, ముందుజాగ్రత్త చర్యగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఇప్పటికే అలర్ట్ చేసినట్లు తెలిపింది. వైరస్‌తో గడచిన 24 గంటల్లో నలుగురు చనిపోయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు ప్రకటించారు. జేఎన్.1 సబ్ వేరియంట్ కేసులు బయటపడిన కేరళలోనే వైరస్ బాధితుల సంఖ్య ఎక్కువగా నమోదు అవుతోందని వారు తెలిపారు. శుక్రవారం బయటపడిన కొత్త కేసులు మొత్తం 752 కాగా వారిలో 565 మంది కరోనా బాధితులు కేరళలోనే ఉన్నారని వారు వివరించారు. యాక్టివ్ కేసులు కూడా కేరళలోనే అత్యధికమని, వైరస్ బాధితులలో 2,872 మంది కేరళలోనే ఉన్నారని వారు చెప్పారు. గోవాలోనూ జేఎన్.1 సబ్ వేరియంట్ కేసులు 21 నమోదు అయ్యాయని వారు చెప్పారు.



# రేషన్ కార్డులు రద్దు..!

## కొత్త రేషన్ కార్డులకు నూతన గైడ్‌లైన్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన గైడ్లైన్స్ రూపొందించింది. ఇప్పటివరకు ఉన్న రేషన్ కార్డులను రద్దుచేసి నూతన గైడ్లైన్స్ తో కొత్త కార్డుల ప్రక్రియ ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 28వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.


గ్రామ సభలు, డివిజన్, వార్డు సభల ద్వారా నూతన రేషన్ కార్డుదారుల లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 2 కోట్ల 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నట్లు సమాచారం. రేషన్ కార్డులకు నూతన గైడ్లైన్స్ లో భాగంగా 100 గజాల పైబడి ఇల్లు లేదా ఫ్లాటు, సొంత కారు కలిగి ఉంటే రేషన్ కార్డుకు అనర్హులు గా ప్రకటిస్తారు. గతంలో అర్హత కలిగి ఉండి ఇప్పుడు సంపన్నులుగా ఉన్నవారు రేషన్ కార్డు అనర్హులు అని తెలుస్తోంది. ప్రభుత్వ, ఉద్యోగం, డాక్టర్, లాయర్ తోపాటు మరికొన్ని రంగాల్లో పనిచేస్తున్న వారికి రేషన్ కార్డు జారీ ఉండదనీ సమాచారం. టాక్స్ లు చెల్లించేవారు రేషన్ కార్డుకు అనర్హులు గా ప్రకటిస్తారు. వీటితోపాటు మరికొన్ని కీలక సమగ్ర సమాచారం ఆధారంగా రేషన్ కార్డుల జారీ కార్యక్రమం ప్రారంభమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనున్న నూతన నిబంధనలతో నకిలీ ఫేక్ రేషన్ కార్డులకు చెక్ పెట్టవచ్చు. ఆరోగ్యశ్రీ 15 లక్షల రూపాయలకు పెంపుతో పాటు రేషన్ లో మరికొన్ని సరుకులు అందించే ఆలోచన లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## అమెరికాలో హిందూ దేవాలయం గోడలపై
# ఖలిస్థానీ అనుకూల రాతలు

- ప్రధాని మోడీపై కూడా విద్వేషపూరిత రాతలు
- ఘటన తాలూకు ఫోటోలను నెట్టింట పంచుకున్న హిందూ అమెరికన్ ఫౌండేషన్
- ఈ ఘటనను విద్వేషపూరిత నేరంగా పరిగణించి దర్యాప్తు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి

కాలిఫోర్నియా : అమెరికాలో సిక్కు వేర్పాటువాదులు మరొక సారి రెచ్చిపోయారు. కాలిఫోర్నియాలోని స్వామి నారాయణ్ మందిర్ వసాన సంస్థ గోడలపై ఖలిస్థానీ అనుకూల రాతలు రాశారు. ప్రధాని నరేంద్ర మోడీపై విద్వేషపూరిత రాతలు కూడా రాసుకొచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన చిత్రాలను హిందూ అమెరికా ఫౌండేషన్ ఎక్స్ వేదికగా పంచుకుంది. నెవార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, సివిల్ రైట్స్ డివిజన్‌కు ఫిర్యాదు అందజేసినట్లు కూడా వెల్లడించింది. ఈ ఘటనను ద్వేషపూరిత నేరంగా పరిగణించి దర్యాప్తు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేసింది. కాగా, గతంలోనూ అమెరికాతో పాటు పొరుగున ఉన్న కెనడాలో హిందూ వ్యతిరేక ఘటనలు వెలుగు చూశాయి. కెనడాలోని సర్రీ నగరంలో ఇటీవల ఒక దేవాలయం గోడలపై ఆగంతకులు విద్వేషపూరిత రాతలు రాశారు. ఖలిస్థానీ వేర్పాటువాది నిజ్జర్ హత్యకు సంబంధించిన నిరసనల ఫోటోలను గుడి తలుపులపై అతికించారు.

# తెలంగాణ ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఏసీబీ డీజీగా ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్లపాటు హైదరాబాద్ సీపీగా పని చేసిన ఆయన ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ డీజీగా నియమించింది. ఈ నేపథ్యంలో ఆయన ఈ రోజు బాధ్యతలను స్వీక రించారు. ఆయనకు ఏసీబీ కార్యాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు శుభా కాంక్షలు తెలిపారు. ఈ మేరకు సీవీ ఆనంద్ ట్వీట్ చేశారు. రెండేళ్ల పాటు హైదరాబాద్ పోలీస్ కమిషనర్గా తాను కొనసాగానని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతలను పటిష్ఠంగా ఉంచానని పేర్కొన్నారు. అది తనకు వృాఎత్తిపరంగా చాలా సంతృాఎప్తిని ఇచ్చిం దన్నారు. ఒకేసారి అన్ని రకాల పండుగలు వచ్చిన ప్పటికీఎక్కడా మతసా మరస్యం దెబ్బ తినకుండా ప్రశాంతంగా పండుగలను నిర్వహించినట్లు తెలిపారు.

## సామాజిక మార్పులకు కృషి చేసిన పీవీ: భట్టి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ భవన్‌లో మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు వర్ధంతి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరై నివాళులర్పించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీ సొంతమన్నారు. విద్యా వ్యవస్థ, అనేక సామాజిక మార్పులకు ఎంతో కృషి చేశారన్నారు. పీవీ నరసింహారావు లాంటి గొప్ప వ్యక్తి తెలంగాణలో పుట్టడం అందరికి గర్వకారణమన్నారు. మొట మొదటి సారి గురుకుల పాఠశాలల రూపకల్పన ఘనత పీవీ కే దక్కుతుం దన్నారు. భూ సంస్కరణలు అమలు చేసిన చేసిన సాహసి పీవీ నరసింహారావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు లాంటి శక్తివంతమైన నాయకుడిని ప్రధానిని చేసింది కాంగ్రెస్ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి: రేవంత్ రెడ్డికి గిగ్ వర్కర్ల విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిగ్ వర్కర్లతో సమావేశమయ్యారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్, ఓలా, ఉబర్, ఆటో డ్రైవర్లతో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా దాదావు మూడున్నర లక్షలమంది... ఆన్ లైన్ యాప్స్, డిజిటల్ ప్లాట్ఫాంలపై తాత్కాలికంగా పని చేసే గిగ్ వర్కర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ఫ్రాన్స్‌లో విమానం నిలిపివేతపై
# భారత ఎంబసీ స్పందన

- అధికారులు సమాచారం అందించారని వెల్లడి
- ప్రయాణికుల భద్రత కోసం చర్యలు తీసుకున్నామని వివరణ
- ఆ ప్రయాణికులు యూఏఈలో పని చేస్తుండవచ్చని ప్రకటన

పారిస్ : మనుషుల అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) అనుమానంతో భారతీయులతో నికరాగువా వెళుతున్న విమానాన్ని ఫ్రాన్స్ నిలిపివేసిన సంగతి విదితమే. ఆ విమానంలోని ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఆ ఘటనపై ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం తాజాగా స్పందించింది. మానవ అక్రమ రవాణా జరుగుతోందని సమాచారం అందడంతో భారతీయులు ప్రయాణిస్తున్న విమానాన్ని ఆపేశామని అధికారులు సమాచారం అందించారని తెలియజేసింది. ఏ340 ఫ్లైట్‌లో మొత్తం 303 మంది ప్రయాణికులు ఉండగా, వారిలో ఎక్కువ మంది భారత సంతతికి చెందిన వారేనని వివరించింది. కొంత మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పింది. ప్రయాణికుల భద్రతపై ఆందోళన అక్కర్లేదని, అవసరమైన చర్యలు తీసుకున్నామని ఎంబసీ అధికారులు తెలిపారు. విమానంలోని భారత సంతతి ప్రయాణికులు యూఏఈలో పని చేస్తుండవచ్చని భావిస్తున్నట్లు వివరించారు. ఆ ఘటనపై విచారణ జరుపుతున్నామని, భారతీయ ప్రయాణికుల తప్పు లేదని నమ్ముతున్నామని పేర్కొన్నారు.



**భారత ఎంబసీ ట్వీట్ :** '303 మంది ప్రయాణికులతో నికరాగువా వెళుతున్న విమానాన్ని ఆపేసినట్లు ఫ్రెంచ్ అధికారులు తెలియజేశారు. వారిలో ఎక్కువ మంది భారతీయులు దుబాయి నుంచి నికరాగువా వెళుతున్నారు. మానవ అక్రమరవాణా జరుగుతోందనే సమాచారం అందడంతో ఫ్రెంచ్ విమానాశ్రయంలో విమానాన్ని నిలిపివేశారు. ఎంబసీ బృందానికి కాన్సులర్ యాక్సెస్ లభించింది. పరిస్థితిని పరిశీలిస్తున్నాం. ప్రయాణికులను విచారిస్తున్నాం' అని భారత ఎంబసీ ట్వీట్ చేసింది.

## పదహారు లోక్ సభ స్థానాలపై
# కమలనాథుల దృష్టి

### అసెంబ్లీ ఫలితాలను డబుల్ చేసే పనిలో కాషాయదళం

- పోటీ చేసేందుకు రెడీ అంటున్న ఈటల, రఘునందన్ రావు
- రిజర్వ్ స్థానాలపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆ నేతలు పార్లమెంటు సీటుపై కన్నేశారా..? అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సై అంటున్నారా..? లోక్ సభ కు పోటీ చేసేందుకు పావులు కదువుతున్నారా..? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. అదే అనిపిస్తోంది. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అప్పుడే లాబీయింగ్ మొదలు పెట్టినట్లు కనిపిస్తోంది. పలువురు నేతలు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించుకుని ప్రచారంలో దూసుకుపోతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. ఇప్పుడు అన్ని పార్టీలు పార్లమెంట్ ఎన్నికలపై దృాఎష్టి పెట్టాయి. ఏ నియోజకవర్గానికి ఎవరు అభ్యర్థి అయితే బాగుంటుంది అనే దానిపై ప్రధాన పార్టీలు కసరత్తు కూడా చేస్తున్నాయి.. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ కూడా అభ్యర్థుల విషయంలో దృాఎష్టి పెట్టినట్టు సమాచారం. అయితే కొందరు పార్టీ నేతలు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమాయత్తమవుతుండటం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వారు సైతం పార్లమెంట్ బరిలో దిగేందుకు సై అంటున్నారని పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి. ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన సిట్టింగ్ ఎంపీలు మరోసారి తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు స్థానాలు నుండి పోటీ చేసే అవకాశం ఉంది. అయితే అదిలాబాద్ పార్లమెంట్ స్థానంలో ప్రస్తుతం ఎంపీ పోటీ చేస్తారా లేదా అనే సందేహం వ్యక్తం అవుతుంది. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబూరావు తనకు ఆ టికెట్ ఇస్తారని హామీ ఇచ్చారని చెప్పుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, సుభాష్ రెడ్డి, కొండేటి శ్రీధర్, హుస్సేన్ నాయక్, ఆచారిలు సైతం ఎంపీలుగా పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేస్తామని ఈటెల రాజేందర్, రఘునందన్ రావులు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి, మెదక్ స్థానాల్లో ఏదో ఒక చోట నుండి పోటీ చేసే అవకాశం ఉంది. అయన ఎక్కడ నుండి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇక మెదక్ నుండి రఘునందన్ రావు గతంలో పోటీ చేశారు. ఇప్పుడు కూడా పోటీ కి రెఢీ అంటున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి, ఎల్లారెడ్డి అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన సుభాష్ రెడ్డి మరోసారి పోటీ చేయాలని అనుకుంటున్నారట. ఇక, వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి వర్ధన్నపేట అసెంబ్లీకి పోటీ చేసిన కొండేటి శ్రీధర్ ఆశిస్తున్నారట. మహబూబాబాద్ పార్లమెంటు నుండి పోటీ చేసేందుకు మహబూబాబాద్ అసెంబ్లీకి పోటీ చేసిన హుస్సేన్ నాయక్ సిద్ధంగా ఉన్నారట. పెద్దపల్లి నుండి మరోసారి తనకు అవకాశం రావచ్చు అని ధర్మపురి అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన ఎస్ కుమార్ భావిస్తున్నారట.





అయితే మల్కాజిగిరి లోక్ సభ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీల నుండి పోటీ చేసిన ఒకరిద్దరు కన్నేశారని కూడా పార్టీలో ప్రచారం జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీ ఓటమి చవిచూసిన తల్లోజు ఆచారి కూడా తాను సైతం ఎంపీ బరిలో అంటున్నారట. మొత్తానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన పలువురు నేతలు, పార్లమెంట్ బరిలో నిలిచి తమ అదృాఎష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంటున్నారట. మరి పార్టీ హై కమాండ్ ఎవరిని కరుణిస్తుందో.. ఎవరికి మొండి చెయ్యి చూపుతుందో వేచి చూడాల్సిందే..!

## సూర్యాపేట జిల్లాలో 2 వేల మందికి
# డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తాం

- పొంగులేటితో కలిసి సూర్యాపేట జిల్లాలో పర్యటన
- అర్హులకు మోడల్ కాలనీలో ఇళ్లు కేటాయిస్తామని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సూర్యాపేట జిల్లాలో రెండువేల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 ఎకరాల స్థలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించి పేదలకు కేటాయిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తామన్నారు. అర్హులకు మోడల్ కాలనీలో ఇళ్లు కేటాయిస్తామని వెల్లడించారు. 'పదేళ్లలో హుజూర్నగర్ నియోజకవర్గంలో కట్టింది 270 ఇళ్లు మాత్రమే. చాలా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్లు పనిచేయడం లేదు 100 రోజులలో అన్నీ పూర్తి చేసి చూపిస్తామని' మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా దీపా దాస్‌మున్షీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికలకు మరికొన్ని నెలలే గడువు ఉన్న వేళ కాంగ్రెస్ సంస్థాగతంగా కీలక మార్పులు చేపట్టింది. ఎన్నికలే లక్ష్యంగా పలు రాష్ట్రాల బాధ్యులను మార్చింది. రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ఛత్తీస్గఢ్ బాధ్యతలను అప్పగించింది. యూపీ బాధ్యతలు చూస్తున్న ప్రియాంక గాంధీని ఆ స్థానం నుంచి తప్పించి.. అవినాశ్ పాండేకు ఆ రాష్ట్ర బాధ్యతలను కట్టబెట్టింది. ప్రియాంకకు ఎలాంటి బాధ్యతలూ అప్పగించలేదు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నియామకాలు చేపట్టినట్లు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా ఉన్న మాణిక్రావు ఠాక్రేను బాధ్యతల నుంచి తప్పించారు. ఆయనకు గోవా, దామన్-దయ్యూ, దాద్రా నగర్ హవేలీ బాధ్యతలను అప్పగించారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు పరిశీలకులుగా వ్యవహరించిన దీపాదాస్ మున్షికి కేరళ, లక్షద్వీప్తో పాటు తెలంగాణ అదనపు బాధ్యతలు అప్పగించారు. గతంలో తెలంగాణ వ్యవహారాల బాధ్యులుగా వ్యవహరించిన మాణికం ఠాగూర్కు ఏపీ, అండమాన్ నికోబార్ వ్యవహారాలను అప్పగించారు. అజయ్ మాకెన్ను ట్రెజరర్గా, మిలింద్ దియోరా, విజయ్ ఇందర్ సింగ్లా జాయింట్ ట్రెజరర్లుగా వ్యవహరించనున్నారు. జనరల్ సెక్రటరీగా ఉన్న తారిక్ అన్వర్ను, ఇన్ఛార్జులుగా ఉన్న భక్తచరణ్ దాస్, హరీశ్ చౌదరి, రజనీ పాటిల్, మనీశ్ చత్రాత్ను ఆయా బాధ్యతల నుంచి తప్పించారు.

# విద్యతోనే యువత ముందడుగు

- తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం
- ఆరోగ్య మిత్ర ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల ప్రేరణ కార్యక్రమ ప్రారంభం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని, విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరుచు కోవాలని తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి- బుర్రా వెంకటేశం అన్నారు.

శనివారం నాడు సచివాలయంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

# సొసైటీ ద్వారా బ్రాహ్మణులకు మెరుగైన సేవలు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అనుబంధ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సభ్యుల నుండి డిపాజిట్ల సేకరణలో తొలిసారిగా 30 కోట్లమైలురాయిని అధిగమించినట్లు సొసైటీ చైర్మన్ అమ్మా ప్రసాద్ వెల్లడించారు. బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలుతీర్చడంలో, అతి తక్కువ వడ్డీకి ఋణాలు అందచేయటంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో- ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీముందంజలో ఉందన్నారు. ఇప్పటికి 75,005 మంది సభ్యులతో, 16 శాఖలతో కొనసాగుతూ రాష్ట్రం లో అతి పెద్దప్రాథమిక పరపతి సంఘంగా సొసైటీ గుర్తింపు సాధించిందని చెప్పారు. సొసైటీ ద్వారా ఇప్పటి వరకు సుమారుగా 95కోట్ల నికర ఋణాలను బ్రాహ్మణులకు మంజూరు చేయటం జరిగిందన్నారు. ఇందులో మహిళాసాధికారత కోసంఅరుంధతి గ్రూపు ఋణ పథకం ద్వారా ఇప్పటికి ఈ సం.లో 893 బ్రాహ్మణ మహిళా గ్రూవులకి (2679 మందికి)ఋణాలు 7.79 కోట్లు, పురుషుల స్వయం ఉపాధికి వశిష్ట గ్రూపు ఋణ పథకం ద్వారా 389 గ్రూవులకు (1167మందికి), ఈ ఏడాది ఋణాలు 3.52 కోట్లు అందించటం జరిగిందని తెలిపారు. ఈ గ్రూప్ ఋణాలు రు.45,000 నుండిమొదలై సకాలంలో చెల్లించిన వారికి రెండవసారి రు.75,000 మూడవసారి రు.1,00,000, నాల్గవసారి, రు.1,50,000,ఐదవసారి రు.2,50,000 మంజూరు చేయటం జరుగుటుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ పేరికా మేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సూచనల మేరకు అమలావురంలో సొసైటీ నూతన శాఖనుఏర్పాటు చేసి ఆ ప్రాంత బ్రాహ్మ ణుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని, సొసైటీ చైర్మన్ గా పనిచెయ్యటానికిఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాయలసీమకు తలమానికం...

# రిమ్స్ మెడికల్ హబ్..!



- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- మొదటి రోజు జిల్లా పర్యటనలో రిమ్స్ ప్రాంగణంలో డా.వైఎస్ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డా. వైఎస్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, డా.వైఎస్ఆర్ క్యాన్సర్ కేర్ సెంటర్, ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవం

కడప, సూర్య ప్రత్యేక ప్రతినిధి : జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు.. ఆరోగ్య సమాజం కోసం ఎంతో మంది వైద్యులను అందిస్తున్న రిమ్స్ మెడికల్ హబ్ గారాయలసీమకే తలమానికంగా మారిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశంసించారు. శనివారం కడప రిమ్స్ ప్రాంగణంలో అత్యాధునిక మౌలిక వసతులతోనిర్మించిన డా.వైఎస్ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డా. వైఎస్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, డా.వైఎస్ఆర్ క్యాన్సర్ కేర్ సెంటర్ లతో పాటు రిమ్స్ సమీపంలోనిడా.వైఎస్ రాజశేఖరరెడ్డి క్యాంపస్ లో నూతనంగా నిర్మించిన ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ భవనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వరుసగా వేర్వేరుగాప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాషా,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, ఏ్రా ఎండి మురళీధర్, జిల్లాకలెక్టర్ వి.విజయ్ రామరాజు, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, జేసీ గణేష్ కుమార్, కడప నగరకమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రిమ్స్ ఆసుపత్రి కేవలం జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాయలసీమ స్థాయిలో కూడా ప్రజలకు అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అంది స్తోందన్నారు. సువిశాలమైన, ఆహ్లాదకరమైన వాతా వరణం తో మెరుగైన వైద్యసేవలతో వేలాది మందిప్రజలకు ప్రతి నిత్యం ప్రాణ రక్షణ కల్పిస్తూ సంజీవనిగా సేవాలందిస్తోందన్నారు. రిమ్స్ భోధనాసుపత్రి ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించే క్రమంలో కోట్లాది రూపాయలను వెచ్చించి.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేన్సర్ రీసెర్చ్ ఆసుపత్రి, మానసిక వైద్యశాల, ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్యశాలలను అందుబాటులోకి తీసుకురావడంజరిగిందన్నారు. రాయలసీమలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించే మెడికల్ హబ్ గా రిమ్స్ అనుబంధ ఆసుపత్రుల్లో సేవలు విస్తృతం కానున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసిందన్నారు. వైద్య విభాగాధిపతులు కేవలంవైద్యం వరకే పరిమితం కా కుండా ఆయా విభాగాల్లో పరికరాల నిర్వహణ, యాజమాన్యంపై ప్రత్యేక దృష్టి సారించి వైద్యరంగం పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు.

**డాక్టర్ వైఎస్ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ :** రాష్ట్ర ప్రభుత్వం రిమ్స్ ప్రాంగణంలో 452 పడకల సామర్థ్యంతో జి+4 అంతస్థులతో ఏ, బి, సి, డి ఈ బ్లాకులుగా డా. వైఎస్ఆర్సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. 2,38,062.46 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఆసుపత్రి కోసం.. రాష్ట్ర ప్రభుత్వం రూ. 125 కోట్లనువెచ్చించింది. అందులో రూ.75 కోట్లు నిర్మాణ పనులకు గాను, రూ.50 కోట్లు వైద్య పరికరాల కోసం ఖర్చు చేయడం జరిగింది. ఇందులో కార్డియాలజీ, న్యూరాలజీ, మెడికల్గ్యాస్ట్రోఎంటరాలజీ, నెఫ్రాలజీ, కార్డియో థొరాసిక్ వాస్కులర్ సర్జరీ, న్యూరో సర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ మొదలైన 10సూపర్ స్పెషాలిటీ విభాగాలకు సంబంధించి వైద్య సేవలు అందనున్నాయి. ఇందులో సాధారణ వార్డులో (పురుషులు స్త్రీలు) 300 పడకలు, పేషెంట్ కేర్ యూనిట్లు, 100పడకలు, 12 పడకల క్యాజువాలిటీ, 40 పడకలు ఇతరులకు కేటాయించారు. అంతేకాకుండా 12 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, అన్ని సూపర్ స్పెషాలిటీలకు అనువైనసెంట్రల్ లాబొరేటరీ, రేడియాలజీ విభాగం, ఏ్రా, సెంట్రల్ ఫార్మసీ, అధునాతన క్యాథ్ ల్యాబ్, అధునాతన బ్లడ్ బ్యాంక్, అధునాతన స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంజరిగింది.

**డా. వైఎస్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ :** మానసిక రోగులకు అత్యుత్తమ ఉపశమనం కలిగించేలా నిపుణులైన మానసిక వైద్యులచే వైద్యం, కౌన్సిలింగ్అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సదుపాయాలతో రిమ్స్ ప్రాంగణంలో 100 పడకల మానసిక వైద్యశాలను రూ.40 కోట్లు వెచ్చించి నిర్మించింది. 97,844చదరవు అడుగుల విస్తీర్ణంలో జి+1 అంతస్తుతో నిర్మించిన ఈ ఆసుపత్రిలో 23 మంది వైద్యులు, 27 మంది నర్సింగ్ స్టాఫ్, 29 మంది పారామెడికల్ స్టాఫ్, 37 మంది ఇతరసహాయక సిబ్బంది కలిపి మొత్తం 116 సిబ్బందితో మానసిక రోగులకు వైద్య సేవలు అందనున్నాయి. ఇందులో ప్రతిరోజు సేవలతో పాటు.. డెడిక్షన్ సెంటర్, క్లినిక్,స్కిజోఫ్రెనియా క్లినిక్, సేవలతో సేవలు. అందుబాటులో ఉన్నాయి. జెరియాట్రిక్ క్లినిక్, చైల్డ్ గైడెన్స్ క్లినిక్ సైకోథెరపీ, ఫార్మాకో థెరపీ, పేషెంట్ కేర్ యూనిట్లు అందుబాటులో వున్నాయి.

**డాక్టర్ వై.యస్.ఆర్. క్యాన్సర్ కేర్ సెంటర్ :** క్యాన్సర్ బాధిత రోగులకు అధునాతన వైద్యసేవలతో సరికొత్త జీవితాన్నందించే దిశగా.. రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్యసదుపాయాలతో రిమ్స్ ప్రాంగణంలో 100 పడకల క్యాన్సర్ కేర్ సెంటర్ ను రూ.107 కోట్లు వెచ్చించి నిర్మించింది. 1,58,295 చదరవు అడుగుల విస్తీర్ణంలో జి+2 అంతస్తుతోనిర్మించిన ఈ ఆసుపత్రిలో 33 మంది వైద్యులు, 36 మంది నర్సింగ్ స్టాఫ్, 69 మంది పారామెడికల్ స్టాఫ్, 10 మంది ఇతర సహాయక సిబ్బంది కలిపి మొత్తం 148 సిబ్బందితోక్యాన్సర్ బాధిత రోగులకు వైద్య సేవలు అందనున్నాయి. ఇందులో మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాల ద్వారా వైద్య సేవలుఅందనున్నాయి. ఇందులో 96 పడకల సాధారణ వార్డు, ఐసియు, క్యాజువాలిటీ, 4 పడకల మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ వార్డు అందుబాటులో ఉన్నాయి.

**ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి :** సమాజంలోని అన్ని వర్గాలకు సమానమైన, సమర్థవంతమైన కంటి సంరక్షణను అందించడమే లక్ష్యంగా ఎల్. వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిసేవాలందిస్తోంది. గత 36 సంవత్సరాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్నాటక రాష్ట్రాల్లో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మూడు తృతీయ స్థాయి సంరక్షణ సౌకర్యాలు, 26సెకండరీ స్థాయి కంటి సంరక్షణ కేంద్రాలు, 259 ప్రాథమిక కంటి సంరక్షణ కేంద్రాలతో 288 స్థానాలకు విస్తరించింది. హైదరాబాద్లో ఉన్న దాని ప్రధాన క్యాంపస్లో సమగ్ర కంటిఆరోగ్య సౌకర్యం. అంధత్వ నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో నడుస్తున్న ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ భారతదేశంలోనే అత్యంత ప్రఖ్యాతి గాంచిన నేత్రఆరోగ్య కేంద్రం. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా నిర్వహింపబడుతున్న కంటి రోగులకు సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ, దృష్టి మెరుగుదల, పునరావాససేవలు, అత్యంత ప్రభావితమైన గ్రామీణ కంటి ఆరోగ్య కార్యక్రమాలను అందిస్తుంది.

# వైకాపాకి రోజులు దగ్గర పడ్డాయి

- ఎన్ఆర్ఐ తెదేపా కార్యకర్త యశస్వి (యష్) బొద్దులూరి అరెస్టుపై లోకేష్ ఆగ్రహం
- ప్రశ్నించే గొంతులను నిర్బంధాల ద్వారా అణిచివేస్తున్న జగన్ సర్కార్
- నిరసనగా గుంటూరు సీఐడీ కార్యాలయం వద్ద ఆందోళన



అమరావతి: ఎన్ఆర్ఐ తెదేపా కార్యకర్త యశస్వి (యష్) బొద్దులూరి అరెస్టును తెదేపా నేతలు ఖండించారు. అరెస్టుకు నిరసనగా గుంటూరు సీఐడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదిని హింసించినట్లు యష్తో సీఐడీ వ్యవహరించడం దుర్మార్గమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ విమర్శించారు. యష్ అరెస్టును ఖండిస్తున్నా. ప్రశ్నించే గొంతులను నిర్బంధాల ద్వారా అణిచివేయాలని వైకాపా ప్రభుత్వం అనుకుంటోంది. న్యాయం జరిగే వరకు విశ్రమించబోము. వైకాపాకి చివరి రోజులు దగ్గర పడ్డాయి అని లోకేశ్ మండిపడ్డారు.యష్ను అరెస్టు చేయడం సైకోయిజానికి నిదర్శనమని ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. యష్ భద్రతపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ తప్పులు, అవినీతిని ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా? అని ప్రశ్నించారు. స్వేచ్ఛగా అభిప్రాయాన్ని వెల్లడించే హక్కు లేదా?జగన్ నియంతృత్వ పోకడలకు మూల్యం చెల్లించక తప్పదు అని అన్నారు.అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూస్తున్నారని చింతకాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. వైకాపా ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. యశస్విని ఏపీ సీఐడీ పోలీసులు శనివారం ఉదయం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని పరామర్శించేందుకు వచ్చిన ఆయన్ని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకొని గుంటూరు సీఐడీ కార్యాలయానికి తరలించారు. 41ఏ సీఆర్పీసీ కింద యష్కు నోటీసులిచ్చారు. 2024 జనవరి 11న తిరుపతి ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు రావాలని చెబుతూ.. ఆయన్ని విడుదల చేశారు.

# కల్లూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ట్రాక్టర్ను ఢీకొన్న వోల్వో బస్సు
- నలుగురు మృతి
- ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి
- మృతులు గుత్తి మండలం మాముదూరుకు చెందిన వారు

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, : అనంతపురం జిల్లా కల్లూరు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గార్లదిన్నె నుంచి గుత్తి మండలం మాముదూరుకు బియ్యం బస్తాలతో వెళ్తున్న ట్రాక్టర్ ను వెనుక వైపు నుంచి వోల్వో బస్సు వెనుకవైపు నుంచి వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మాముదూరుకు చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందిన హృదయ విదారకమైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుత్తి మండలం మాముదూరు గ్రామానికి చెందిన కుమ్మర శ్రీరాములు, కుమ్మర శ్రీనివాసులు, కుమ్మర నాగార్జున, కుమ్మర చిన్న తిమ్మప్ప లు గార్లదిన్నె లోని ఓ ప్రైవేట్ రైస్ మిల్లులో బియ్యాన్ని ఆడించుకొని తిరిగి తమ గ్రామానికి శనివారం తెల్లవారుజామున బయలుదేరారు. ట్రాక్టర్ లో బియ్యం బస్తాలతో పాటు వారు పైన కూర్చుని ఉండగా వెనుక వైపు నుంచి వచ్చిన వోల్వో బస్సు





తెల్లవారుజామున సమయం కావడంతో ట్రాక్టర్లు గమనించకుండా వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. అత్యంత వేగంతో వోల్వో బస్సు ట్రాక్టర్ తో బియ్యం బస్తాలు రోడ్డు దాటి అవతల వైపుకి పడ్డాయి. అతివేగంతో వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వేగాన్ని అదుపు చేయలేక బస్సు ట్రాక్టర్ వెనుక వైపున ఇరుక్కునిపోవడంతో స్థానికులు జెసిబి సహాయంతో బస్సును లాగి బయటకు తీశారు. మృతదేహాలు చిందర వందరగా అత్యంత హృదయ విదారకంగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వాటిని రోడ్డు పక్కకు చేర్చి పోలీసులు వచ్చేంతవరకు వారు కాపలాగా ఉన్నారు. అనంతరం అంబులెన్స్ సహాయంతో పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మృతుల కుటుంబాలకు 50 వేల రూపాయలు సాయం



తనవంతుగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు ప్రకారం 2 లక్షల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట రామిరెడ్డి. ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించారు. గుత్తి మండలం మాముదూరు గ్రామానికి చెందిన కుమ్మర శ్రీరాములు, కుమ్మర శ్రీనివాసులు, కుమ్మర నాగార్జున ,కుమ్మర చిన్న తిమ్మప్ప, శనివారం తెల్లవారుజామున పామిడి బ్రిడ్జి సమీపంలో ట్రాక్టర్ ఓల్వో బస్ యాక్సిడెంట్ లో మృతి చెందిన విషయం తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి స్థానికులు ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను చూసి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అధైర్య పడకండి మీకు అండగా నేనుంటా అని భరో కల్పిస్తూ వారిని ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన వంతు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు అందించడంతోపాటు ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా తో పాటు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి మరింత సహాయం అందే విధంగా తనువంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తుగ్గిలి నాగేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ,గుత్తి మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి ప్రవీణ్ కుమార్ యాదవ్, పామిడి పట్టణ కన్వీనర్ జోజోడు కుమార్, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## తిరుమల సమాచారం

### వైకుంఠ ఏకాదశి సందర్భంగా

# వేడుకగా స్వర్ణరథోత్సవం



తిరుమల మేజర్న్యూస్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు రథాన్ని అధిరోహించి నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన స్వర్ణరథాన్ని టీటీడీ మహిళా ఉద్యోగులతో పాటు పలువురు మహిళలు గోవిందనామస్మరణతో, భక్తిశ్రద్ధలతో లాగారు. స్వర్ణరథోత్సవాన్ని గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులు దర్శించుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో లు సదా భార్గవి, వీరబ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.

### భక్తులకు సంతృప్తికరంగా

# వైకుంఠ ద్వార దర్శనం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి
- ఉదయం 5.15 గంటల నుండే వైకుంఠ ద్వార సర్వదర్శనం ప్రారంభం
- ఈవో ఎవి ధర్మారెడ్డి



తిరుమల మేజర్ న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారని, ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేశామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట శనివారం ఉదయం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. భక్తులందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం సందర్భంగా భక్తులందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి మాట్లాడుతూ నిర్దేశిత సమయం కంటే 45 నిమిషాలు ముందుగా శనివారం ఉదయం 5.15 గంటల నుండే సర్వదర్శనం ప్రారంభించామని తెలిపారు. ఆ తరువాత స్లాట్ల వారీగా ప్రత్యేక ప్రవేశ దర్శనం, సర్వదర్శనం భక్తులను అనుమతిస్తున్నామని తెలియజేశారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, టీ, కాఫీ, పాలు అందిస్తున్నామని చెప్పారు. తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టోకెన్ల జారీ సజావుగా జరుగుతోందన్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, సర్వదర్శనం కలిపి రోజుకు దాదాపు 70 వేల మందికి, 10 రోజుల్లో కలిపి దాదాపు 8 లక్షల మందికి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

# ఘనంగా భగవద్గీత అఖండ పారాయణం



తిరుమల మేజర్ న్యూస్ : గీతాజయంతిని పురస్కరించుకుని తిరుమల నాదనీరాజనం వేదికపై శనివారం భగవద్గీత అఖండ పారాయణం జరిగింది. ప్రముఖ పండితులు కుప్పా విశ్వనాథ శర్మ శేషాచార్యులు, మారుతి ఆధ్వర్యంలో పండితులు భగవద్గీతలోని శ్లోకాలను పారాయణం చేశారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కె ఎస్ ఎస్ అవధాని ఇతర పండితులు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అంతకుముందు విష్ణు సహస్రనామ పారాయణం జరిగింది.


## విజయవాడ నగర పాలక సంస్థ

### టెండరు-కం-బహిరంగ వేలము ప్రకటన

Rc.N2-112806/2021 - E.No.49776 తేది.23-12-2023.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పద్మావతి ఘాట్ ఫుడ్ కోర్ట్ వద్ద పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొనుటకు ఒక సంవత్సరము కాలమునకు లీజుకు కేటాయించుటకు టెండరు-కం-బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా నిర్వహించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

| వ.నం. | పార్కింగ్ ప్రదేశము | పార్కింగ్ విస్తీర్ణము చ.అ.ల.లో | లీజు అప్ సెట్ వాల్యూ ఒక సంవత్సర కాలమునకు నిర్ణయించిన మొత్తము రూ. | టెండర్ షెడ్యూల్ ఖరీదు రూ. | టెండరు దాఖలు చేయు సమయము లో చెల్లించవలసిన ధరావత్తు (EMD) మొత్తము (ఒక్కంటికి) రూ. |
|---|---|---|---|---|---|
| 1 | పద్మావతి ఘాట్ ఫుడ్ కోర్ట్ వద్ద పార్కింగ్ ప్రదేశము | 6,950 | 7,28,387/- | 2000/- | 1,82,097/- |

సదరు టెండరు-కం-బహిరంగ వేలము షెడ్యూల్ ను ఆయా పార్కింగ్ ప్రదేశము ఎదురుగా పేర్కొనబడిన రుసుము చెల్లించి పొందవచ్చును.

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాల వ్యవధి: ది.26-12-2023 నుండి 08-01-2024 వరకు (ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు)

టెండరు దాఖలు చేయు సమయము: ది.09-01-2024 ఉ. 11.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు

బహిరంగ వేలము నిర్వహించు సమయము: ది.09-01-2024 సా. 4.00 గం.లకు


హెచ్చు పాటదారుడు వారు చెల్లించవలసిన అప్ సెట్ వాల్యూ పై GSTని రూల్ నెం.12/2017 Central Tax (Rate Under GST, Point No.4, Chapter No.99 ప్రకారము మినహాయింపు ఇవ్వడమైనది.

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

సం/- కమీషనర్



# ఏపీలో 2024 పొలిటికల్ ఛాంపియన్ ఎవరు?



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు 2023 కీలక మలుపు అని చెప్పక తప్పదు . అత్యంత సీనియర్ అయిన చంద్రబాబుతో పాటు భవిష్యత్లో ఏపీలో రాజకీయ నేతలుగా పోటీ ఉంటుందని భావిస్తున్న మరో ముగ్గురు నేతలు ఈ ఏడాది తమ శక్తివంచన లేకుండా ప్రయత్నించారు. వారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో లేదా అన్నది పోలింగ్ తర్వాత వచ్చే ఫలితాల్లో తేలుతుంది. కానీ ఐదుగురు అగ్రనేతలు మాత్రం.. ఈ ఏడాది భిన్నమైన పరిస్థితుల్ని ఎదుర్కొన్నారు. అధికారంలో ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దగా ప్రజల్లోకి రాలేదు. కానీ ప్రతిపక్షంలో ముగ్గురు నేతలు మాత్రం ప్రజల్ని ఆకట్టుకునేందుకు ఏడాది మొత్తం తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో అనూహ్య ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ లీడర్లలో ఏడాది మొత్తం సూపర్ యాక్టివ్ గా ఉన్న లీడర్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. చంద్రబాబు తన జీవితంలో ఎప్పుడూ లేని విధంగా రెండు యాభై రెండు రోజుల పాటు జైల్లో గడిపారు. ఇది ఆయనకు మంచే చేసిందన్న విశ్లేషణ ఎక్కువగా వస్తోంది. పవన్ కల్యాణ్ రెండు పడవల మీద ప్రయాణం చేసినా టీడీపీతో పొత్తులు పెట్టుకుని రాజకీయాల్లో కీలక మార్పులు తెచ్చారు. ఇక సీఎం జగన్ తనదైన శైలిలో తాడేపల్లి నుంచే ప్రభుత్వాన్ని, పార్టీని నడుపుతున్నారు. రాజకీయాల్లో కీలక మార్పులు రావడానికి ఆయన నిర్ణయాలు కారణమయ్యాయి. మరోవైపు బిజేపి అధ్యక్షురాలిగా పురందేశ్వరి తనదైన మార్కు చూపించే ప్రయత్నంలో ఉన్నా సీనియర్ల నుంచి సహకారం కరువవుతోందన్న ఆందోళన కూడా ఉంది.

## జైలు జీవితాన్ని చూసిన చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడిది నాలుగు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ మైన అనుభవం ఉన్న రాజకీయ జీవితం. అయితే ఆయన తన జీవితంలో ఎప్పుడూ జైలు జీవితం చూడలేదు. తొలి సారిగా 2023లో జైలు కెళ్లారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కేసులో అవినీతి జరిగిందని ఎఫ్ఐఆర్లో పేరు లేకపోయినా రాత్రికి రాత్రి అరెస్టు చేసి ఆయనను రిమాండ్కు తరలించారు. పూర్తి స్థాయిలో బెయిల్ ఇచ్చే క్రమంలో స్కిల్ కేసులో సీఐడీ చెబుతున్న అంశాల్లో ఒక్కటి కూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా సాక్ష్యం లేదని హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. చంద్రబాబుపై ప్రభుత్వం ఆరేడు కేసులు పెట్టింది. సుప్రీంకోర్టులో ఉన్న క్వాష్ పిటిషన్ పై తేడా వస్తే .. మరో ఐదారు కేసులు పెట్టేందుకు రెడీగా ఉంది. ఆ కేసుల్లో మళ్లీ జైలుకు వెళ్తారా లేదా అన్న సంగతి పక్కన పెడితే.. 2023లో మాత్రం ఆయన 53 రోజుల పాటు జైల్లో ఉన్నారు. నిజానికి రాజకీయ నాయకుడు ఇలా ప్రభుత్వంమ పెట్టే కేసుల్లో జైలుకు వెళ్లడం అనేది.. ఆయనకు ప్లస్ అవుతుందని రాజకీయాలపై కనీస పరిశీలన చేసిన ఎవరికైనా అర్థం అవుతుంది. చంద్రబాబు జైల్లో ఉన్న కాలంలో ఆయనకు మద్దతుగా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ... తెలుగు వాళ్లు ఉన్న ఇతర రాష్ట్రాలు.. ఇతర దేశాల్లో సంఘీభావ ప్రదర్శనలు జరిగాయి. చంద్ర బాబు చేసిన అభివృద్ధి గురించి ఆయన బయట ఉంటే ఆయనే చెప్పుకునేవారు. కానీ జైల్లో ఉండటం వల్ల చంద్రబా బు సంస్కరణలు, అభివృద్ధి వల్ల బాగుపడిన వారు బయటకు వచ్చి చెప్పుకున్నారు. ఓ రకంగా చంద్ర బాబు పని తీరు.. కొత్త తరానికి తెలిసేలా ఈ అరెస్ట్ చేసిందని చెప్ప వచ్చు. అదే సమయంలో చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టారన్న సానుభూతి ప్రజల్లో వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ రిలాక్స్ కాలేదు. అధికారపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. తన పని తాను చేస్తూ ఉంటారు. గత ఎన్నికల్లో ఘోరపరాజయం ఎదురైనా.. ఆయన కార్యాకలాపాల్లో ఎలాంటి మార్పు రాలేదు. 2024 ఎన్ని కల కోసం 2023లో విస్తృాతంగా శ్రమించారు. అరెస్టుకు ప్రాజెక్టుల బాట బట్టారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పేరుతో ఆరు గ్యారంటీలు ఇచ్చి భవిష్యత్ భరోసా పేరుతో జిల్లాలు తిరిగారు. అధికారమా .. ప్రతిపక్షమా అని పక్కన పెడితే. చంద్రబాబు తన రాజకీయ పయనాన్ని 2023లో మరింత ఎఫెక్టివ్గా కొనసాగించారని అనుకోవచ్చు.



## ప్రజల్లోకి రాకపోయినా రాజకీయాల్ని శాసించిన వైఎస్ జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ ఏడాది కూడా పెద్దగా ప్రజల్లోకి రాలేదు. ప్రజాదర్బార్ లాంటి కార్యక్రమాలు చేపట్టలేదు. కానీ ప్రభుత్వ పథకాలకు బటన్లు నొక్కే పహిరంగసభలకు మాత్రం తరచుగా హాజరయ్యారు. ఈ సభల్లోనే రాజకీయ ప్రసంగాలు చేస్తూ విపక్షాలపై విరుచుకుపడ్డారు. అయితే రాజకీయాల్లో వచ్చిన పెను మార్పులకు సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలే కారణం అని చెప్పుకోవచ్చు. చంద్రబాబును అరెస్టు చేయాలన్న నిర్ణయం తర్వాత రాజకీయం మారిపోయింది. టీడీపీ, జనసేన పొత్తులు పెట్టుకున్నాయి. సాధారణంగా ఎన్నికల ఏడాదిలో ముఖ్యమంత్రులు విస్తృాఎతంగా ప్రజల్లో పర్యటిస్తారు. అభివృాఎద్ధి పనుల ప్రారంభోత్సవాలు పథకాలతో హడావుడి చేస్తారు. అయితే సీఎం జగన్ కేవలం పథకాల బటన్ నొక్కే కార్యక్రమాలకే ఎక్కువగా పరిమితమవుతున్నారు. పాతిక లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని చెబుతున్నారు కానీ అవి పూర్తి స్థాయిలో సిద్ధం కాకపోవడం సమస్యగా మారింది. ప్రస్తుతం అభ్యర్థుల కసరత్తు చేస్తున్నారు. అత్యధిక మంది ఎమ్మెల్యేలు ఉండటంతో వారిలో ప్రజల్లో వ్యతిరేక త తెచ్చుకున్న వారిని పక్కన పెట్టడం సమస్యగా మారింది.



## పొత్తులతో రాజకీయం మార్చేసిన జనసేనాని పవన్ కల్యాణ్



జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ఈ ఏడాది టర్నింగ్ లీడర్ అనుకోవచ్చు. అటు సినిమాలు.. ఇటు రాజకీయాలు అనే రెండు పడవలపై ప్రయాణిస్తూ ఆయన పయనం సాగించినా.. రాజకీయాల్లో మాత్రం ఆయన గేమ్ ఛేంజర్ అయ్యారు. అంతకు ముందు ఓట్లు చీలనివ్వనని పదేపదే ప్రకటనలు చేసిన పవన్ కల్యాణ్ చంద్రబాబును అరెస్టు చేసిన తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు ముందు పొత్తును ప్రకటించడం గేమ్ చేంజర్ గా మారింది. అప్పట్నుంచి రాజకీయాలు మరింతగా మారిపోయయి. టీడీపీ, జనసేన కూటమి విస్తృాఎతంగా చర్చల్లోకి వచ్చింది. సినిమాలతో బిజీగా ఉన్నా..పవన్ కల్యాణ్ వారాహి యాత్ర చేశారు. ఉభయగోదావరి జిల్లాలు, విశాఖ, కృాఎష్ణా జిల్లాల్లో వారాహియాత్ర చేశారు. ఇప్పుడు పూర్తిగా సిన్మాలకు విరామం ఇచ్చి రాజకీయాలకు సమయం కేటాయిస్తున్నారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేసినా పెద్దగా ఫలితాలు రాలేదు. అయినా ఆయన నిరాశ పడలేదు. ఈ ఏడాది రాజకీయాల్లో పవన్ కల్యాణ్ గేమ్ ఛేంజర్ అని చెప్పుకోవచ్చు.

## పాదయాత్రతో ఇమేజ్ మార్చుకున్న నారా లోకేష్

2023 ప్రారంభంలో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు అంటే.. చాలా మంది లైట్ తీసుకున్నారు. ఎందుకంటే అప్పటికి ఆయనకు ఉన్న ఇమేజ్ అలాంటిది. స్టాన్ఫర్డ్లో చదువుకుని నీట్గాషేవ్ చేసుకుని పాలిటిక్స్ చేస్తే.. పప్పు అనే ముద్ర వేసేందుకు విపక్ష నేతలు పోటీపడ్డారు. ఆ ఇమేజ్ తొలగించుకుంటూ.. తెలుగులో తన ప్రసంగ స్టైల్ను పూర్తిగా మార్చుకుని ఒక్కో అడుగు ముందుకు వేస్తూ సాగారు. పాదయాత్రలో చాలా ఆటంకాలు వచ్చాయి. లోకేష్ ఆ ఆటంకాలను ఎదుర్కొని.. తనను తను నిరూపించుకంటూ వస్తున్నారు. బాగా చదువుకున్నా.. . నిజంగా నాయకుడు అంటే అలా ఉండాల్సిందే అని ప్రజల మనసుల్లో ముద్ర వేసినట్లుగా మారేందుకు ప్రయత్నించారు. కానీ అది కూడా తనదైన పద్ధతిలోనే. దూకుడుగా మాట్లాడినా.. దౌర్జన్యంగా చేసినట్లుగా అనిపించినా తప్పును ఎదుర్కొనే విషయంలో తగ్గనని నిరూపించేలాగానే మారిపోయారు. తాను నీట్ గా షేవ్ చేసుకున్నంత మాత్రాన చేతకానివాడిని కాదని.. తన వేష, భాషలే కాదు.. మాటలను కూడా మార్చి నిరూపించారు. ఒకప్పుడు చిన్న మాట తడబడితే ట్రోల్ చేయడానికి వేల మంది రెడీగా ఉండేవారు. ఇప్పుడు లోకేష్ వారికి అలాంటి అవకాశం ఇవ్వ లేదు. నారా లోకేష్ ఇమేజ్ ను.. యువగళం పాదయాత్ర పూర్తిగా మార్చేసింది. కుప్పం నుంచి ప్రారంభమైన యాత్ర సాఫీగా సాగలేదు. అనేక ఆటంకాలు సృాఎష్టించి యువగళానికి ఓ క్రేజ్ తీసుకు వచ్చారు జగన్ రెడ్డి. చివరికి మైకులు.. నిలబడేందుకు ఉపయోగించుకునే స్టూల్ కూడా లాగేసుకున్నారు. కానీ యువగళాన్ని మాత్రం ఆపలేదు. చివరికి చంద్రబాబును అరెస్ట్ చేయడంతో రెండు నెలల విరామం పాదయాత్రకు వచ్చింది. అయితే ఆ సమయంలోనూ ఢిల్లీలో వ్యవహారాలను చక్క బెట్టారు. ఆయన నాయకత్వ సామర్థ్యంపై పార్టీలో మరింత నమ్మకం పెరిగింది. ఇప్పుడు లోకేష్.. అన్నింటినీ అధిగమించిన నాయకుడు.. ప్రతీ దానికి ధైర్యంగా సమాధానాలిచ్చిన నాయకుడు.. తాను చెప్పింది చేస్తానని ధైర్యంగా చెప్పగలిగే నాయకుడ్ని శిలాఫలకాల సాక్షిగా ఆవిష్కరించుకున్న నాయకుడు ఈ నాయకుడ్ని తీర్చిదిద్దింది 2023 సంవత్సరమే.

మొత్తంగా .. ఏపీలోని ఈ ఐదుగురు ప్రముఖ నేతల్లో ఈ సారి అందరి కంటే చిన్నవయసులో ఉన్న లోకేష్.. ఏడాది మొత్తం కఠిన పరీక్షలను ఎదుర్కొన్నారు. ఎక్కడా తడబడకుండా పయనం సాగించారు. కానీ.. లోకేష్ ముఖ్యమంత్రి పదవి రేసులో లేరు. కనీసం పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి తీసుకుంటానని కూడా చెప్పడంలేదు.

BJP



## పురందేశ్వరి

పురందేశ్వరి కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2004లో బాపట్ల నియోజకవర్గం నియోజకవర్గం నుండి పోటీ చేసి తొలిసారి లోక్సభ సభ్యురాలిగా ఎన్నికైంది. ఆమె 2009లో విశాఖ నియోజకవర్గం నుంచి రెండోసారి ఎంపీగా ఎన్నికై యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో వాణిజ్యం, పరిశ్రమల, మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయమంత్రిగా పని చేసింది. పురందేశ్వరి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ తీరును వ్యతిరేకిస్తూ పార్టీకి రాజీనామా చేసి ఆ తర్వాత 2014లో భారతీయ జనతా పార్టీ చేరింది. ఆమె అనంతరం మహిళా మోర్చా ప్రధాన ప్రభారిగా, బీజేపీ ఒడిశా రాష్ట్ర ఇన్చార్జ్ వివిధ హోదాల్లో పని చేసిన ఆమెను 2023 జులై 4న ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలిగా బీజేపీ కేంద్ర నాయకత్వం నియమించింది.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం మారిపోయిందంటూ కేంద్ర మాజీ మంత్రి, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 10 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందని చెప్పారు. ప్రధాని ఓ మహిళకు గ్యాస్ సిలిండర్ ను ఇస్తున్న ఫొటోను షేర్ చేశారు. నా దేశం ఇలా మారిపోయింది! గతంలో మహిళలు పొయ్యి పొగతో ఇబ్బందులు పడాల్సి ఉండేది. ఇప్పుడు ఉజ్వల పథకం కింద మోదీ ప్రభుత్వం 10 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది అని పేర్కొన్నారు.



# ధీటుగా బదులిస్తున్న ఆసీస్ : ఆఖర్లో భారత్ కౌంటర్ ఎటాక్

## రసవత్తరంగా ఏకైక టెస్ట్

ముంబయి : భారత్, ఆస్ట్రేలియా మహిళల జట్ల మధ్య ముంబయిలోని వాంఖడే వేదికగా జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన కంగారూలు రెండవ ఇన్నింగ్స్‌లో మాత్రం దీటుగా బదులు ఇస్తున్నారు. భారత్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 406 పరుగులకు ఆలౌట్ చేసిన ఆసీస్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొంది. భారత్ తమ ముందు ఉంచిన 187 పరుగుల ఆధిక్యాన్ని కరిగించి మూడవ రోజు శనివారం ఆట ముగిసే సమయానికి ఐదు వికెట్లు కోల్పోయి 233 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆసీస్ 46 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉంది. మూడవ రోజు ఓవర్‌నైట్ స్కోరు 376/7 వద్ద ఆట ఆరంభించిన భారత్ మరి 30 పరుగులు మాత్రమే జోడించింది. సెంచరీ దిశగా సాగిన దీప్తి శర్మ 78 పరుగులకే నిష్క్రమించింది. పూజా వస్త్రాకర్ (47) కూడా అర్ధ శతకం కోల్పోయింది. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డ్‌నర్ నాలుగు వికెట్లు తీయగా సదర్లాండ్, కిమ్ గార్త్ చెరి తలా రెండు వికెట్లు తీశారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 219 పరుగులకే ఆలౌట్ అయిన విషయం విదితమే. అనంతరం రెండవ ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఆరంభంలో ధాటిగానే ఆడింది. ఓపెనర్ బెత్ మూనీ (37 బంతుల్లో 33, 7 ఫోర్లు) బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. అయితే, ఆమెను రిచా ఘోష్ రనౌట్ చేయడంతో ఆసీస్ తొలి వికెట్ కోల్పోయింది. మరొక ఓపెనర్ లిచ్‌ఫీల్డ్ (18)ని స్నేహ్ రాణా బౌల్డ్ చేసింది. 56 పరుగుల స్కోర్‌కే రెండు వికెట్లు కోల్పోయిన ఆసీస్‌ను ఎలీస్ పెర్రీ (45), మెక్‌గ్రాత్ (73) ఆదుకున్నారు. ఆ ఇద్దరూ మూడవ వికెట్‌కు 84 పరుగులు జోడించారు.

మూడవ సెషన్ వరకు ఆ జోడీ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంది. టీ విరామానికి ముందు పెర్రీని స్నేహ్ రాణా పెవిలియన్ చేర్చడంతో మెక్‌గ్రాత్ కెప్టెన్ అలిస్సా హీలి (32)తో కలసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. ఆ జోడీ నాలుగవ వికెట్‌కు 66 పరుగులు జోడించింది.

# హార్దిక్‌కు గాయం

## ఐపీఎల్ 2024కు దూరం

- ముంబయి కెప్టెన్సీపై మళ్లీ చర్చ
- గాయంతో ఐపీఎల్ 2024కు దూరం కానున్న పాండ్య
- వన్డే ప్రపంచ కప్ టోర్నీనుంచి గాయంతో వైదొలిగిన పాండ్యా
- ఇటీవలే ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా ప్రకటించారు



ముంబయి : ముంబయి ఇండియన్స్ జట్టు ఏరికోరి గుజరాత్ టైటాన్స్ నుంచి తెచ్చుకున్న సారథ్య బాధ్యతలు అప్పగించిన హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2024 సీజన్ ఆడడం కష్టమేనా? గాయంతో అతను లీగ్ మొత్తానికి దూరం అవుతున్నాడా? అంటే, అవుననే వార్తలు వినిపిస్తున్నాయి. వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ తరువాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 (ఐపీఎల్) కు సంబంధించిన విషయాలు క్రికెట్ అభిమానులకు చర్చనీయంగా మారాయి. ఐపీఎల్ 2024 వేలం, వేలానికి ముందు జరిగిన ట్రేడ్‌లు, ముంబయి ఇండియన్స్ జట్టు కెప్టెన్ మార్పువంటి విషయాలపై నెట్టింట పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అయితే, ఐపీఎల్ 2024కు ముందు ముంబయి ఇండియన్స్ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా ఉన్న తమ జట్టు మాజీ ప్లేయర్ హార్దిక్ పాండ్యాను ఆల్ క్యాష్ ట్రేడ్‌లో భాగంగా ముంబయి దక్కించుకుంది. కామెరూన్ గ్రూన్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఇచ్చేసి మరీ ఈ డీల్ పూర్తి చేసింది. జట్టులోకి తీసుకోవడమే కాదు ఏకంగా పాండ్యా ముంబయి ఇండియన్స్ పగ్గాలు అప్పగించింది. పది సంవత్సరాలుగా సారథ్యం వహిస్తూ, ఐదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను తప్పించి హార్దిక్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. ఈ నిర్ణయంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా ముంబయి ఇండియన్స్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించుకుంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరణ ఇచ్చింది. దీనితో ఆగ్రహం వ్యక్తం చేసిన రోహిత్ శర్మ ఫ్యాన్స్ చాలా మంది సోషల్ మీడియాలో ముంబయి ఇండియన్స్ అధికారిక ఖాతాను అన్‌ఫాలో చేసేశారు. ముంబయి ఇండియన్స్ జెర్సీ, క్యాప్‌లు కాల్చేశారు. అయితే, ఇంత విమర్శలను సైతం తట్టుకుని నిలబడిన ముంబయి ఇండియన్స్ జట్టుకు ప్రస్తుతం పెద్ద కష్టం వచ్చింది. ఏరికోరి జట్టులోకి తీసుకున్న కొత్త కెప్టెన్ హార్దిక్ పాండ్యా వచ్చే సీజన్‌లో ఆడడం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ సందర్భంగా గాయపడిన హార్దిక్ పాండ్యా ఆ తరువాత ఆస్ట్రేలియాతో సీరీస్‌కు, దక్షిణాఫ్రికా పర్యటనలు దూరమైన విషయం విదితమే. ఆ స్టార్ ఆల్‌రౌండర్ కనీసం అఫ్ఘానిస్తాన్‌తో పర్యటన నాటికైనా అందుబాటులోకి వస్తాడని అంతా భావించారు. కానీ, గాయం తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా అఫ్ఘానిస్తాన్‌తో సీరీస్‌తో పాటు ఐపీఎల్ 2024 సీజన్‌లోను ఆడడం కష్టమేనని తెలుస్తోంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో పాండ్యా విషయంలో రిస్క్ తీసుకునేందుకు బీసీసీఐ ఇష్టపడడం లేదని సమాచారం. ఒకవేళ టీమిండియా టీ20 జట్టు కెప్టెన్సీ చేపట్టేందుకు రోహిత్ ఆసక్తి చూపకపోతే ఆ బాధ్యతలను హార్దిక్ పాండ్యా చేపట్టవలసి ఉంటుంది. అందుకే బీసీసీఐ ఆచి తూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ హార్దిక్ పాండ్యా ఐపీఎల్‌కు దూరమైతే ముంబయి కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మనే నియమిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రోహిత్ తిరిగి సారథ్య బాధ్యతలు చేపట్టడం కష్టమే అని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే జరిగితే జట్టులో సీనియర్ అయిన జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్‌లో ఒకరికి ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు దక్కవచ్చు. అయితే, ఐపీఎల్ 17వ సీజన్‌లో హార్దిక్ పాండ్యా గైర్హాజరుపై ముంబయి ఇండియన్స్‌గానీ, బీసీసీఐ నుంచి గానీ అధికారిక ప్రకటన వెలువడలేదు. నెటిజన్లు మాత్రం హార్దిక్ పాండ్యాపై సెటైర్లు వేస్తూ పోస్టులు చేస్తున్నారు. 'ఎల్లప్పుడూ గాయంతో ఆటకు దూరం... అరుదైన టాలెంట్' అని ఒక నెటిజన్ కామెంట్ చేశాడు. 'రోహిత్ శర్మ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోకూడదరు. ఒకవేళ తీసుకుంటే, అది అతనికి అవమానం' అని మరొక యూజర్ కామెంట్ చేశారు.

# రిటైర్‌మెంట్ తరువాత అదే పని చేస్తా

- ఆర్మీ కోసం ఎక్కువ సమయం కేటాయిస్తా
- ఎంఎస్ ధోనీ కీలక వ్యాఖ్యలు
- నెట్టింట ప్రశంసలు



రాంచీ : మహేంద్ర సింగ్ ధోనీ. క్రికెట్ ప్రపంచానికి పరిచయం అక్కర్లేని పేరు. ముఖ్యంగా భారత క్రికెట్ విషయానికి వస్తే ధోనీ రాక ముందు, ధోనీ తరువాత అని చెప్పుకోవచ్చు. ఎందుకంటే అతను సాధించిన ఘనతలు అటువంటివి. కెప్టెన్సీ చేపట్టిన తొలి టీ20 ప్రపంచ కప్‌నే భారత్‌కు అందించిన ఘనుడు. రెండు దశాబ్దాల తరువాత వన్డే ప్రపంచ కప్ అందించిన కెప్టెన్. అందుకే ధోనీ ఫ్యాన్స్ గుండెల్లో చోటు సంపాదించాడు. ఇక 2019 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్ తరువాత మళ్లీ టీమిండియా తరఫున ఆడలేదు ఆ ఝార్ఖండ్ డైనమెట్. అతను 2020 ఆగస్టు 15న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటర్‌మెంట్ ప్రకటించాడు. కానీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో మాత్రం చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. 2024 సీజన్ ఆడేది ఖాయం కాగా, 2025 ఐపీఎల్ సీజన్ ఆడతాడా లేదా అనే ప్రశ్నకు కాలమే సమాధానం చెబుతుంది. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టినప్పటి నుంచీ ధోనీ నిర్విరామంగా క్రికెట్ ఆడుతున్నాడు. మూడు సంవత్సరాలుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైనా ఐపీఎల్ కోసం శ్రమిస్తూనే ఉన్నాడు. అయితే, ధోనీ క్రికెట్ ఆడకుండా ఉండగలడా ? ఆటకు పూర్తిగా వీడ్కోలు పలికిన తరువా ఏమి చేస్తాడు అనే ప్రశ్నలు చాలా మందిలో ఉన్నాయి. ఇదే ప్రశ్న ఇటీవల మహేంద్ర సింగ్ ధోనికి ఎదురైంది. అయితే, ధోనీ చెప్పిన సమాధానం మాత్రం ప్రేక్షకుల హృదయాన్ని తాకింది. సాధారణంగా క్రికెటర్ ఎవరైనా ఆటకు దూరమైన తరువాత వ్యాఖ్యాతలుగా మారతారు. కొందరు క్రికెట్ అకాడమీలు పెడుతూ యువ ఆటగాళ్లకు కోచింగ్ ఇస్తారు. మరి కొందరేమో ఐపీఎల్ వంటి ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఏదైనా జట్టుకు కోచ్‌లుగా వ్యవహరిస్తారు. కానీ ధోనీ వాటన్నిటికి దూరం. రిటైర్‌మెంట్ తరువాత ధోనీ ఏమి చేస్తాడంటే, 'రిటైర్‌మెంట్ గురించిన నేను ఇప్పటి వరకు పెద్దగా ఆలోచించలేదు. ఎందుకంటే నేను ఐపీఎల్‌లో ఇప్పటికీ క్రికెట్ ఆడుతున్నా.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నా. వాస్తవంగా చెప్పాలంటే క్రికెట్ తరువాత నేను ఏమి చేస్తానేది ఆలోచిస్తే.. నాకూ ఆసక్తిగానే ఉంటుంది. కానీ నేను మాత్రం రిటైర్‌మెంట్ తరువాత ఆర్మీలో ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నా. ఎందుకంటే నేను కొన్ని సంవత్సరాలుగా ఆర్మీ కోసం ఎక్కువ సమయం కేటాయించలేదు. దానిని రిటైర్‌మెంట్ తరువాత భర్తీ చేస్తా' అని ధోనీ తన మనసులోని మాట బయట పెట్టాడు. ధోనీ నిర్ణయంపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు వస్తున్నాయి. దటీజ్ ధోనీ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా, భారత క్రికెట్‌కు మహేంద్ర సింగ్ ధోనీ అందించిన సేవలకు గాను 2011లో భారత సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంకు అందించారు. 2019లో జమ్ము కాశ్మీర్‌లో విధుల్లో సైతం పాల్గొన్నాడు. చిన్నప్పటి నుంచి తనకు ఆర్మీ అంటే ఇష్టమని ధోనీ ఇదివరకే ఎన్నో సార్లు చెప్పాడు. ఇక రిటైర్‌మెంట్ తరువాత తనకు ఇష్టమున్న ఆర్మీకే ఎక్కువ సమయం కేటాయిస్తానని ధోనీ వెల్లడించాడు.

# స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకు గాయం

## వచ్చే నెల ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సీరీస్‌కూ దూరమైన సూర్యకుమార్



ముంబయి : టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. కీలకమైన ఆటగాళ్లు జట్టుకు దూరం అవుతున్నారు. ఇప్పటికే పేసర్ మహ్మద్ షమీ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, రుతురాజ్ గైక్వాడ్ గాయాల బారిన పడగా తాజాగా స్టార్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్‌కు చీలమండ గాయమైందని రిపోర్టులు చెబుతున్నాయి. దీనితో వచ్చే నెలలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న టీ20 సీరీస్‌కు అతడు దూరం కానున్నాడని తెలుస్తోంది. ఈ నెల 14న దక్షిణాఫ్రికాతో జరిగిన మూడవ టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ గాయపడ్డాడని, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీకి రిపోర్ట్ చేశాడని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఐపీఎల్ సమయానికి తిరిగి కోలుకునే అవకాశం ఉందని, వేసవిలో ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సీరీస్‌కు కూడా అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలిపాయి. గాయంపై సూర్య ఎన్‌సీఏకి రిపోర్ట్ చేశాడని, మెడికల్ టీమ్ అతను గాయపడినట్లు నిర్ధారించిందని బీసీసీఐ వర్గాలు వివరించాయి. జనవరిలో జరిగే ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సీరీస్ ఆడలేదని, టెస్ట్ మ్యాచ్‌లకు ఎంపికయ్యే అవకాశం లేదని, ఫిబ్రవరిలో జరిగే రంజీ ట్రోఫీ టోర్నమెంట్‌లో ముంబయి తరఫున ఆడవచ్చని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు. ఐపీఎల్‌లో ఆడడానికి ముందు అతని ఫిట్‌నెస్‌ను పరిశీలించవలసి ఉందని సూచించారు.

# ఇంగ్లండ్ క్రికెటర్ శామ్ కరన్ గొప్ప ఆటగాడు

## సంచలన వ్యాఖ్యలు చేసిన డివిలియర్స్



దర్బన్ : ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్ కరన్ మంచి ఆటగాడు అంటూనే అతనిపై సంచలన వ్యాఖ్యలు చేశాడు దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్. ఇంగ్లండ్ జట్టు కోసం కానీ, ఐపీఎల్‌లో కానీ కరన్ ఎప్పుడూ అనుకున్నంత స్థాయిలో ఆడలేదని విమర్శించాడు. ఇటీవల జరిగిన మినీ వేలానికి సంబంధించి డివిలియర్స్ తన అభిప్రాయాన్ని పంచుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 2023 వేలంలో పంజాబ్ కింగ్స్ అతనిని రూ. 18.50 కోట్లకు కొనుగోలు చేయడం శుద్ధ దండగ అని పేర్కొన్నాడు. ఆ వేలంలో అత్యధిక ధర పలికింది అతనికే. ఇప్పుడూ అదే జట్టుతో ఉన్నాడు. తాజా వేలంలో కంగారూ ఆటగాళ్లు మిచెల్ స్టార్క్ రూ. 24.75 కోట్లు, పాట్ కమిన్స్ రూ. 20.5 కోట్లకు అమ్ముడు కావడంపై స్పందిస్తూ కరన్ గురించి ప్రస్తావించాడు. కరన్‌కు అంత మొత్తం చెల్లించినా అనుకున్న స్థాయిలో రాణించలేకపోయాడని గుర్తు చేశాడు. అయితే, విషయాన్ని తాను వివాదం చేయాలనుకోవడం లేదని, కాకపోతే అతను తీసుకున్న మొత్తం కంటే అతని ప్రదర్శన తక్కువగా ఉందని వ్యాఖ్యానించాడు. అలా అని అతనేమీ తక్కువ స్థాయి ఆటగాడు కాదని పేర్కొన్నాడు. కరన్ ఆటను తాను కూడా ఇష్టపడతానని, కాకపోతే ఇటీవలి కాలంలో అతను అనుకున్న స్థాయిలో రాణించడం లేదని చెప్పుకొచ్చాడు. అయితే, తనదైన రోజుమాత్రం చెలరేగిపోతాడని సూచించాడు. కరన్‌ను వేలానికి పంపించి ఉంటే అతని స్థానంలో విభిన్నమైన ఆటగాళ్లు పంజాబ్‌కు దొరికి ఉండేవారని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు.

# కివీస్ గడ్డపై గర్జించిన బంగ్లా పులులు

- సొంత గడ్డపై చిత్తు చిత్తుగా ఓడిన న్యూజిలాండ్
- చివరి వన్డేలో న్యూజిలాండ్‌కు ఘోర ఓటమి
- న్యూజిలాండ్‌లో బంగ్లాకు తొలి వన్డే మ్యాచ్ విజయం
- అయినా సీరీస్ కివీస్‌కు 2-1 తేడాతో దక్కింది



నేపియర్ : న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా తొలి రెండు వన్డే మ్యాచ్‌లలో ఓడిపోయిన బంగ్లాదేశ్ జట్టు మూడవ మ్యాచ్‌లో చెలరేగిపోయింది. సొంత గడ్డపై తిరుగలేని విజయాలు సాధిస్తున్న కివీస్ జట్టును బంగ్లాదేశ్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు న్యూజిలాండ్ గడ్డపై 18 వన్డే మ్యాచ్‌లు ఆడిన బంగ్లాదేశ్ వాటిలో ఒక్కదానిలో కూడా గెలవలేకపోయింది. ఈ సీరీస్‌లోనూ తొలి రెండు మ్యాచ్‌లలో పరాజయం పాలైంది.

కానీ మూడవ మ్యాచ్‌లో ఆతిథ్య కివీస్‌ను బంగ్లాదేశ్ చిత్తు చిత్తుగా ఓడించి న్యూజిలాండ్ గడ్డపై తొలి వన్డే మ్యాచ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత న్యూజిలాండ్‌కు బ్యాటింగ్ అప్పగించింది. పక్కా ప్లాన్‌లో బరిలోకి దిగిన బంగ్లా పులులు ఆదిలోనే కివీస్‌ను దెబ్బ తీశారు. రచిన్ రవీంద్ర (8), హెన్రీ నికోల్స్ (1)లను స్వల్ప స్కోరుకే ఔట్ చేశారు. ఆ తరువా లాథమ్ (21), విల్ యంగ్ (26), చాప్‌మన్ (2) సైతం స్వల్ప స్కోరుకే వెనుదిరిగారు. బంగ్లా బౌలర్లు విజృంభించడంతో కివీస్ బ్యాటర్లు వచ్చినవారు వచ్చినట్లే పెవిలియన్ చేరారు. జట్టు కనీసం మూడు అంకెల స్కోరు కూడా చేయలేకపోయింది. చివరకు 31.4 ఓవర్లలో 98 పరుగుల స్కోర్‌కే కివీస్ కుప్పకూలింది. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లామ్, తంజిమ్ హసన్ షకిబ్, సౌమ్య సర్కార్ తలా 3 వికెట్లు, ముస్తాఫిజుర్ 1 వికెట్ తీశారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి తిగిన బంగ్లా ధాటిగా బ్యాటింగ్ చేసింది. కానీ, 4 పరుగులు చేసిన అనంతరం సౌమ్య సర్కార్ రిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆ తరువాత జట్టు స్కోరు 84 వద్ద అనాముల్ హక్ (37) తొలి వికెట్ రూపంలో వెనుదిరిగాడు. నజ్ముల్ హసన్ శాంటో (51) లిటన్ దాస్ (1)తో కలసి లాంఛనం పూర్తి చేశాడు. బంగ్లాదేశ్ ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 15.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. కివీస్ బౌలర్లలో విలియం రోర్కుకు ఒక వికెట్ దక్కింది. దీనితో వన్డే మ్యాచ్ కాస్తా 47 ఓవర్లలోనే ఫలితం వచ్చేసింది. ఇక న్యూజిలాండ్ గడ్డపై బంగ్లాదేశ్‌కు ఇదే తొలి వన్డే మ్యాచ్ విజయం. తొలి రెండు వన్డే మ్యాచ్‌లలో గెలిచిన న్యూజిలాండ్ 2-1తో సీరీస్‌ను సొంతం చేసుకుంది. రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల టీ20 సీరీస్ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్నది.

# ఇషాన్‌కు మానసిక ఒత్తిడి

- క్రికెట్ కెరీర్‌పై కీలక నిర్ణయం
- మానసికంగా అలసిపోయానని బీసీసీఐకి చెప్పినట్లు సమాచారం
- కిషన్‌కు అడపా దడపా అవకాశాలు



ముంబయి : టీమిండియా యువ వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్ తన కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నాడు. కొంత కాలం ఆటకు దూరంగా ఉండాలని ఆ 25 ఏళ్ల యువ బ్యాటర్ నిర్ణయించుకున్నాడు. మానసిక ఒత్తిడితో బాధ పడుతున్న ఇషాన్ కిషన్ ఆ సమస్యను అధిగమించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఈ క్రమంలోనే సౌతాఫ్రికా పర్యటనలోని రెండు టెస్ట్ మ్యాచ్‌ల సీరీస్ ఆడకుండా స్వదేశానికి తిరిగి వచ్చాడు. అయితే, ఈ విషయంపై అటు ఇషాన్ కిషన్ కానీ ఇటు బీసీసీఐ కానీ అధికారిక ప్రకటన చేయలేదు. కానీ మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఇషాన్ కిషన్ సౌతాఫ్రికా పర్యటన నుంచి స్వదేశం తిరిగి వచ్చాడని బీసీసీఐ వర్గాలు నేషనల్ మీడియాకు తెలిపాయి. 'మానసికంగా అలసిపోయానని ఇషాన్ కిషన్ బీసీసీఐకి సమాచారం ఇచ్చాడు. క్రికెట్ నుంచి కొంత కాలం విరామం కావాలని రిక్వెస్ట్ చేశాడు. మేనేజ్‌మెంట్ కూడా అతని పరిస్థితిని అర్థం చేసుకొని ఈ విన్నపాన్ని అంగీకరించింది' అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఇషాన్ కిషన్ అడపా దడపా అవకాశాలు అందుకున్నాడు. రిషభ్ పంత్ బ్యాకప్‌గా కొంత కాలం జట్టులో కొనసాగిన అతను తరువాత ప్రధాన వికెట్‌కీపర్‌గా మారాడు. పంత్ రోడ్డు ప్రమాదంతో ఇషాన్ కిషన్‌కు వరుసగా అవకాశాలు వచ్చాయి. ఆ అవకాశాలను కూడా ఇషాన్ కిషన్ సద్వినియోగం చేసుకున్నాడు. వన్డేల్లో డబుల్ సెంచరీతో పాటు ఓ సెంచరీ కూడా నమోదు చేశాడు. టీ20ల్లోనూ నిలకడగా బ్యాటింగ్ చేశాడు. అయితే, కేఎల్ రాహుల్ తిరిగి రావడం, ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ నుంచి పోటీ నెలకొనడంతో అతను చాలా మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలోనే అతను తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. ఇటీవల ఆస్ట్రేలియాతో టీ20 సీరీస్‌లో నిలకడగా రాణించిన ఇషాన్ కిషన్ సౌతాఫ్రికా పర్యటనలో తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. శుభ్‌మన్ గిల్ రీ ఎంట్రీ ఇవ్వడం, జితేశ్ శర్మకు అవకాశం ఇవ్వడంతో ఇషాన్ కిషన్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ నిర్ణయం అతనిపై మరింత ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సౌతాఫ్రికాతో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సీరీస్‌కు ఎంపికైనా తొలి ప్రాధాన్యం రాహుల్‌కే ఉండడంతో అతను తప్పుకోవడమే ఉత్తమమని భావించాడు. ఐపీఎల్ వరకు అతను ఆటకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ఇషాన్ కిషన్ రెండు టెస్ట్ మ్యాచ్‌లతో పాటు 17 వన్డే మ్యాచ్‌లు, 11 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 29 ఇన్నింగ్స్‌ల్లో 29.64 సగటుతో 741 రన్స్ చేశాడు. వాటిలో ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# డెవిల్ సహజంగా ఉండాలనే సంప్రదాయ వాయిద్యాలు వాడాం



డిఫరెంట్ మూవీస్ని చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న కథానాయకుడు నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్స్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలవుతుంది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే.. డెవిల్ సినిమా విషయంలో సంగీతం, నేపథ్య సంగీతానికి ఈ స్థాయిలో స్పందన వస్తుందని అనుకోలేదు. అందరికీ నచ్చుతుందని అనుకున్నాం. కానీ ఈ రేంజ్లో ప్రశంసలు వస్తాయని అనుకోలేదు. అందరూ ఫోన్లు చేసి ప్రశంసిస్తున్నారు. అర్జున్ రెడ్డి తరువాత నన్ను బ్యాక్ గ్రౌండ్ స్పెషలిస్ట్ చేశారు. కానీ నాకు పాటలకు సంగీతం ఇవ్వడమే తెలుసు. అదే నాకు చాలా ఇష్టం. నాకు ఇప్పుడు ఆర్ఆర్, మ్యూజిక్ ఇలా అన్నింట్లో ఆఫర్లు వస్తున్నాయి. డెవిల్ వరకు చాలా విదేశీ సంప్రదాయ వాయిద్యాలు వాడాం. న్యాచురల్గా ఉండాలనే అలా ప్రయత్నించాం. ఇప్పుడు అది అందరికీ నచ్చేసింది. 1940 నేపథ్యం కాబట్టి బాగానే రీసెర్చ్ చేయాల్సి వచ్చింది.

యానిమల్ ఇప్పటి తరం మూవీ. డెవిల్ కోసం నాటి కాలానికి వెళ్లాల్సి వచ్చింది. యానిమల్కు పని చేసి డెవిల్ కోసం రావడంతో ముందు రెండు మూడు రోజులు అడ్జస్ట్ కాలేకపోయాను. ఆ తరువాత డెవిల్ ప్రపంచంలోకి వచ్చేశాను. డెవిల్ సినిమాలో కళ్యాణ్ రామ్ గారి నట విశ్వరూపాన్ని చూస్తారు. బింబిసారను మించేలా ఉంటుంది. సంయుక్త మీనన్ అద్భుతంగా నటించారు. అభిషేక్ నామా గారు నన్ను చాలా నమ్మారు. కాస్త లేట్ అయినా పర్లేదు నాకోసం వాళ్లు వెయిట్ చేశారు. ఆయన తలుచుకుంటే ఎవరితోనైనా మ్యూజిక్ చేయించుకునేవారు. కానీ ఆయన నా మీదున్న నమ్మకంతో ఆగారు. నాకు చాలా సపోర్టివ్గా నిలిచారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో అవార్డులు కూడా వస్తాయేమో.

# బబుల్గమ్ అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్



ట్యాలెంటెడ్ డైరెక్టర్ రవి కాంత్ పేరేపు దర్శక త్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'బబు ల్గమ్'. మానస చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రవికాంత్ పేరేపు విలేకరుల సమావే శంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

క్షణం తరువాత కృష్ణ అండ్ లీల చేశాను. నిజానికి కృష్ణ అండ్ లీల థియేటర్స్ లో రిలీజ్ కావాల్సింది. కానీ కోవిడ్ లాక్ డౌన్ కారణంగా ఓటీటీలో విడుదలయింది. లాక్ డౌన్ కారణంగా యాక్టర్స్ షెడ్యూల్స్ మారిపోయాయి. చేయాల్సిన ప్రాజెక్ట్స్ ఎక్కువైపోయాయి. ఈ క్రమంలో కొత్తవాళ్ళతో చేయడానికి 'బబుల్గమ్' కథ రాశాను. రోషన్ నాకు ముందే తెలుసు. తను హీరోగా పరిచయం అవుతున్నారని తెలిసి రోషన్ కలిశాను. ఈ కథకు తను పర్ఫెక్ట్ ఫిట్ అనిపించాడు. తరువాత మా జర్నీ మొదలైయింది. జూలైలో షూటింగ్ మొదలుపెట్టి సినిమాని చాలా ఫాస్ట్ గా చేశాం. 'బబుల్గమ్' అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్. ఇది కొత్తవాళ్ళతోనే చేయాల్సిన కథ. 22 ఏళ్ల తర్వాత కాలేజ్ పూర్తి చేసుకొని రియల్ వరల్డ్ లోకి అడుగుపెడతాం. అప్పటి వరకూ మన ఫ్యామిలీ, పేరెంట్స్ మనల్ని ప్రొటెక్ట్ చేస్తారు. ఒక్కసారి మన ప్యాషన్ ని వెదుక్కుంటూ బయటికి వెళ్ళినపుడు అంతా కొత్తగా అనిపిస్తుంది. ఈ క్రమంలో ఎలాంటి కెరీర్ని ఎంచుకోవాలి? డబ్బులు వుంటే సరిపోతుందా? మనకి ఇష్టమైనది చేయాలా? ఇలా చాలా కన్ఫ్యుజన్స్ వుంటాయి. ఇలాంటి సమయంలో అనుకోకుండా జీవి తంలో ప్రేమ వస్తే ఎలా డీల్ చేస్తాం.. ఇలాంటి కథకు కొత్తవాళ్ళు వుం టేనే బెటర్ అనిపించింది. ఈ సినిమాలో బబుల్గమ్ పై ఒక డైలాగ్ వుంది. లవ్, రిలేషన్ షిప్స్ బబుల్గమ్ లాంటిది.. మొదట్లో తియ్యగా వుంటుంది. తర్వా త అంటుకుం టుంది. (నవ్వుతూ) ఇది ప్రధానంగా ప్రేమ కథ. ట్రైలర్ రిలీజ్ చేసినప్పుడు కూడా ఇది రాక్ స్టార్ లా ఉంటుందా ? లేదా ఒక మ్యుజిషియన్ ఫిల్మ్ లా వుంటుందా అని అడిగారు. అయితే ఇది ప్రేమకథ ప్రధానంగా వుండే రిలేషన్ షిప్ డ్రామా. అర్జున్ రెడ్డి వేరు.. ఇది వేరు. అర్జున్ రెడ్డిలా ఇందులో హీరోకి ఎంగర్ ఇష్యుస్ ఏమీ లేవు. అయితే అర్జున్ రెడ్డికి కోపం రావడంతో ఎవరికీ కోపం వచ్చినా అర్జున్ రెడ్డినే అంటున్నారు. కోపం అందరికీ వస్తుందికదండీ.

# హాలీడే సీజన్లో ప్రేక్షకులందరికీ ఫస్ట్ చాయిస్గా మారిన డంకీ



బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్, సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజ్కుమార్ హిరాని కలయికలో రూపొందిన భారీ చిత్రం డంకీ. క్రిస్మస్ సందర్భంగా ఈ చిత్రం డిసెంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలైన సంగతి తెలిసిందే. తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్తో ప్రేక్షకులను హృదయాలను డంకీ చిత్రం గెలుచుకుంటోంది. ఎలాంటి యాక్షన్ సన్నివేశాలు లేకుండా ఫీల్ గుడ్ ఎంటర్ టైనింగ్, ఎమోషనల్ కంటెంట్తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు కంటే శుక్ర, శని వారాల్లో అత్యద్భుతమైన స్పందనను రాబట్టుకుంది. ఆ రెండు రోజుల్లో సినిమాకు 40 నుంచి 50 శాతం బుకింగ్స్ పెరగటమే ఉదాహరణ అని చెప్పొచ్చు. అందుకు కారణం స్ట్రాంగ్ మౌత్ టాక్, ఫీల్ గుడ్ కంటెంట్ కారణంగా ఈ హాలీడే సీజన్లో ప్రేక్షకు లందరూ తమ కుటుంబాలతో కలిసి చూడటానికి డంకీనే మొదటి చాయిస్ గా ఎంపిక చేసుకుంటున్నారు. మన దేశంలోనే కాకుండా ఓవర్ సీస్లోనూ ఈ చిత్రం అద్భుతమైన స్పందనను రాబట్టుకుంటోంది. శుక్రవారం కంటే శనివారం 40 నుంచి 50 శాతం బుకింగ్స్ పెరగటం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. నాన్ యాక్షన్ జోనర్ మూవీకి ఈ రేంజ్ బుకింగ్స్ రావటం నిజంగా అభినందనీయమని అందరూ అంటున్నారు.

# రోటి కపడా రొమాన్స్ ఫస్ట్ డోస్ విడుదల



హాషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ డోస్ పేరిట పబ్లిసిటీ వీడియోను విడుదల చేశారు. ఈ ఫస్ట్డోస్ చూస్తుంటే.. ఇదొక వైవిధ్యమైన కథాంశంతో రూపొందిన యూత్ఫుల్ రొమాంటిక్ ఎంటర్టైనర్లా కనిపిస్తుంది ఈ ఫస్ట్ డోస్లో వున్న యూత్ఫుల్ మూమెంట్స్, ఫ్రెండ్షిప్, రొమాన్స్ ఇవన్నీ చూస్తుంటే యూత్కు ఇది మంచి కిక్ ఇచ్చే సినిమాలా కనిపిస్తుందని అంటు న్నారు టీజర్ చూసిన వాళ్లు. ఈ చిత్ర విశేషాలను దర్శకుడు తెలియజేస్తూ నలుగురు స్నేహితుల కథ ఇది. వారి స్నేహం, ప్రేమ, వారి లైఫ్ జర్నీ ఈ చిత్రంలో చూపిస్తున్నాం. నేటి యువతరాన్ని అమితంగా ఆకట్టుకునే ఈ యూత్ఫుల్ ఎంటర్టైనర్లో కుటుంబ ప్రేక్షకులను అలరించే భావోద్వేగాలు కూడా వున్నాయి. అభిరుచి గల నిర్మాత బెక్కెం వేణుగోపాల్తో కలిసి సృజన్ కుమార్ బొజ్జం ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. తప్పకుండా ఈ చిత్రం యూత్కు ఓ ఫస్ట్డోస్ వుంటుంది అన్నారు.

# బందీ ట్రైలర్



సింగిల్ కారెక్టర్తో సినిమాను నడిపించడం అంటే మామూలు విషయం కాదు. ఇలాంటి ప్రయోగమే ఆదిత్య ఓం చేయబోతున్నారు. ఎప్పుడూ డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్గా నిలిచే ఆదిత్య ఓం ఈ సారి బంధీ అంటూ అందరినీ ఆకట్టుకునేందుకు రాబోతున్నారు. గల్లీ సినిమా బ్యానర్ మీద ఈ మూవీని వెంకటేశ్వర రావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా బంధీ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ను విడుదల చేశారు. ఇక ఇందులో సినిమా కాన్సెప్ట్ గురించి చెప్పాడు. ఓ సగటు మనిషి కోరుకునేవి ఎలా ఉంటాయో చూపించాడు. ఏ మనిషైనా ఆహారం, నీరు, డబ్బు, స్వాతంత్ర్యం కోరుకుంటారు. స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటాడు. అలాంటి వ్యక్తి జీవితంలో ఏర్పడిన ఘట్టాలనే బంధీగా రూపొందించారు. ఇక ఈ ట్రైలర్లో అన్ని రకాల ఎమోషన్స్ను ఆదిత్య ఓం చూపిం చారు. చివరకు నగ్నంగా కనిపించే షాట్ మాత్రం అందరినీ ఆశ్చర్య పరచడం ఖాయం. ఈ చిత్రానికి వీరల్, లవన్, సుదేష్ సావంత్ సంగీతాన్ని అందించారు. మధుసూధన్ కోట సినిమాటోగ్రాఫర్గా వ్యవహరించారు. దేశంలోని పలు అటవీ ప్రాంతాల్లో ఈ మూవీని షూట్ చేశారు. ఇక ఈ చిత్రంలో ఆదిత్య ఓం ఎలాంటి డూప్ లేకుండా అన్ని రకాల స్టంట్స్ చేశారు. మూడేళ్లు కష్టపడి ఏడాదిలో ఉండే అన్ని రుతువుల్ని కవర్ చేస్తూ ఈ మూవీని షూట్ చేశారు. పర్యావరణ సంరక్షణ మీద తీసిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డుల పోస్టర్ లాంచ్




జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం సినిమాటోగ్రఫీ మాత్యులు శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు 'జోష్ ' సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ పోస్టర్ తన నివాసంలో ఆవిష్కరించారు. తధానంతరణ సినిమాటోగ్రఫీ మాత్యులు శ్రీ వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ : సౌత్ ఇండియన్ లెవెల్లో చేస్తున్న జోష్ నంది అవార్డ్స్ కి మా ప్రభుత్వం తరువున అన్ని విధాలుగా అండగా ఉంటామని దక్షణదిలో ఉన్న అన్ని రంగాలను కలువుకొని ఇంతటి మహత్తర కార్యక్రమం చేస్తున్న 'జోష్' నంది అవార్డ్స్ చెర్మన్ సంజోష్ తగరంగారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోష్ నంది అవార్డ్స్ అధినేత శ్రీ సంజోష్ తగరం గారు మాట్లాడుతూ ... గత 9 10 సంవత్సరాల నుండి ఎన్నో సినిమాలు వచ్చాయి కాని ఇంతకు ముందు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తరువు నుండి కాని ప్రైవేట్ పరంగా కాని ఏ ఒక నంది అవార్డు తెలుగు ఇండస్ట్రీ కి ఇవ్వలేదు.

# కెప్టెన్ మిల్లర్ నుంచి సెకండ్ సింగిల్ విడుదల



నేషనల్ అవార్డ్ విన్నర్, సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పీరియడ్ ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ నేషనల్ వైడ్ గా ట్రెండ్ అయ్యింది. ఫస్ట్ సింగిల్ కిల్లర్ కిల్లర్ పాటకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

మేకర్స్ 'కెప్టెన్ మిల్లర్' సెకండ్ సింగిల్ క్రీనీడలే పాటని ని విడుదల చేశారు. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ ఈ పాట కోసం హార్ట్ టచ్చింగ్ నెంబర్ ని స్కోర్ చేశారు. రాకేందుమౌళి రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. సింగర్ జావేద్ అలీ చాలా లైవ్లీగా అలపించారు. ఈ పాటలో ధనుష్, ప్రియాంకా అరుళ్ మోహన్ కెమిస్ట్రీ ని ప్రజెంట్ చేసిన విధానం చాలా ఎట్రాక్టివ్ గా వుంది. 1930–40 బ్యాక్ డ్రాప్ లో హ్యూజ్ బడ్జెట్ తో ఈ చిత్రం రూపొందుతోంది. డాక్టర్ శివ రాజ్ కుమార్, సందీప్ కిషన్ పవర్ ఫుల్ రోల్స్ లో నటిస్తున్న ఈ పీరియడ్ ఫిల్మ్ లో ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయిగా నటిస్తోంది. టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంధిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి. శరవణన్, సాయి సిద్ధార్థ్ సహ నిర్మాతలు. ఈ చిత్రం ప్రముఖ సాంకేతిక నివుణులు పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని డీవోపీ గా పని చేస్తున్నారు. బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్.ఆర్.ఆర్., వుష్ప వంటి చిత్రాలకు పనిచేసిన మధన్ కార్కీ ఈ చిత్రం తమిళ వెర్షన్కు డైలాగ్స్ అందిస్తున్నారు. నాగూరన్ ఎడిటర్. కెప్టెన్ మిల్లర్ '2024 సంక్రాంతికి తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# ఖిలాడి బ్యూటీతో ఐటెం సాంగ్



సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో రూపొందుతున్న గుంటూరు కారం సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమా లో హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుండా, రెండో హీరోయిన్గా మీనాక్షి చౌదరి నటిస్తున్నట్లు ఇప్పటికే అధికారికంగా క్లారిటీ ఇవ్వడం జరిగింది. ఇక గుంటూరు కారం సినిమాలో ఒక మాస్ ఐటెం సాంగ్ ఉంటుందని మొదటి నుంచి కూడా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్గా నటించాల్సిన వూజా హెగ్దే ఛాన్స్ మిస్ చేసుకున్న విషయం తెల్సిందే. హీరోయిన్గా ఛాన్స్ మిస్ చేసుకున్న వూజా హెగ్దే కి ఐటం సాంగ్ని చేసే ఛాన్స్ ఇస్తారనే వార్తలు వచ్చాయి. గుంటూరు కారంలో వూజా హెగ్దే ఐటెం సాంగ్ చేయడం లేదని.. ఆ పాటలో ఖిలాడి బ్యూటీ డింవుల్ హయతి కనిపించబోతుందని యూనిట్ సభ్యుల ద్వారా విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఐటం సాంగ్స్ కి డింవుల్ పెట్టింది పేరు అన్నట్లుగా ఈ మధ్య కాలంలో మారింది. అందుకే త్రివిక్రమ్ ఆమెను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. థమన్ స్వరపర్చిన మాస్ ఐటం సాంగ్ లో మహేష్ బాబు మరియు డింవుల్ హయతి ల డాన్స్ సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉంటుందని యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. సంక్రాంతికి రాబోతున్న అన్ని సినిమాల్లోకి గుంటూరు కారం సినిమాకు ఎక్కువ హైప్ క్రియేట్ అయ్యింది.

# కన్నప్ప ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్గా రాబోతున్న కన్నప్ప చిత్రంపై జాతీయ స్థాయిలో అంచనాలున్నాయన్న సంగతి తెలిసిందే. అయితే కన్నప్ప పోస్టర్తో ఆ అంచనాలు మరింతగా పెరిగాయి. ఇది వరకు ఎన్నడూ చూడని ఓ దృశ్యకావ్యంగా కన్నప్ప మూవీని తెరకెక్కిస్తున్నారు. న్యూజిలాండ్లో 90 రోజుల పాటు నిర్విరామంగా సాగిన ఫస్ట్ షెడ్యూల్ ముగిసిందని కన్నప్ప చిత్రయూనిట్ ప్రకటించింది. న్యూజిలాండ్, థాయ్లాండ్, ఇండియాకు చెందిన అత్యంత ప్రతిభావంతులైన 600 మంది ఆర్టిస్టులు, టెక్నిషియన్లతో ఈ ఫస్ట్ షెడ్యూల్ను పూర్తి చేశామని మేకర్లు తెలిపారు. న్యూజిలాండ్లోని అందమైన ప్రదేశాల్లో ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసిన చిత్రయూనిట్ ఇప్పుడు ఇండియాకు తిరిగి రానుంది. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, శివ రాజ్ కుమార్, ప్రభాస్ వంటి మహామహులెంతో మంది నటిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని



దాదాపు 80 శాతం వరకు న్యూజిలాండ్లోనే షూట్ చేయనున్నారు. ఈ మూవీకి హాలీవుడ్ సినిమాటోగ్రఫర్ షెల్డన్ చౌ పని చేస్తున్నారు. ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్టుగా మోహన్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో ఈ విధంగా ట్వీట్ వేశారు. న్యూజిలాండ్ లో 600 మంది హాలీవుడ్, మరియు భారతదేశంలోని అతిరధ మహారధులైన నటీనటులతో, థాయిలాండ్ మరియు న్యూజిలాండ్ సాంకేతిక నివుణులతో, విష్ణు మంచు కథానాయకుడిగా నిర్మిస్తున్న చిత్రం 'కన్నప్ప'. 90 రోజుల మొదటి షెడ్యూల్ న్యూజిలాండ్ లోని అద్భుతమైన లొకేషన్స్ లో ఆ పరమేశ్వరుడు, షిర్డీ సాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్విజయంగా షూటింగ్ పూర్తి చేసుకుని భారతదేశానికి తిరిగి వస్తున్నాం అని ప్రకటించారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**